ప్రజాశక్తి

ఆదివారం 24 నవంబర్ 2024 8 పేజీలు

ప్రకాశం

బాపట్ల

తుపాన్ హెచ్చరికలతో
రైతుల్లో భయాందోళన

- రేపల్లె డివిజన్‌లో లక్ష ఎకరాల్లో వరి సాగు చేసిన అన్నదాతలు
- కోతకు సిద్ధంగా ఉన్న 50 వేల ఎకరాలు
- భారీవర్షం కురిస్తే వరి పైరుకు నష్టం వాటిల్లే అవకాశం

నూర్పిడి మిషన్‌తో వరి కోతలు కోస్తున్న రైతులు

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడింది. సోమవారం నాటికి వాయుగుండంగా బలపడనుంది. ఇది తుపానుగా మారడంతో దక్షిణ కోస్తా అంతటా భారీవర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ ప్రకటించింది. ఈ నేపథ్యంలో కలెక్టర్ వెంకటమురళి కూడా అధికారులను అప్రమత్తం చేశారు. తుపాను హెచ్చరికలతో జిల్లాలో వరి సాగు చేసిన రైతులు ఆందోళన చెందుతున్నారు. జిల్లాలో కృష్ణా పశ్చిమ డెల్టాలో ఖరీఫ్ సీజన్ ప్రారంభంలోనే కృష్ణా, కొమ్మమూరు కాలువ కింద రైతులు వరిసాగు చేశారు. గత సెప్టెంబరులో కురిసిన భారీవర్షాల కారణంగా కృష్ణా నదికి వరదలు వచ్చి పంటలకు అపారనష్టం వాటిల్లింది. వరదల నాటికి జిల్లాలో 1.81 లక్షల ఎకరాల్లో పంటల సాగు జరగ్గా.. 86 వేల ఎకరాల్లో పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. రేపల్లె వ్యవసాయ డివిజన్ లోని లంకగ్రామాల రైతులకు అపారనష్టం వాటిల్లింది. వరదల కారణంగా వరి పైరుతో పాటు పసుపు, అరటి, కంద, బొప్పాయి పంటలకు నష్టం వాటిల్లింది. ఈ తరువాత కొందరు రైతులు రెండో పంటగా మినుము, మొక్కజొన్న సాగు చేశారు. లంకగ్రామాలు మినహా మిగతా ప్రాంతంలోని ఎగువ ప్రాంత రైతులు వరి పైరును వరదల నుంచి కాపాడుకోగలిగారు. భారీ వర్షాలు, వరదలను తట్టుకొని ప్రస్తుతం కోతలకు వచ్చిన వరి పైరుకు బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావం కారణంగా నష్టం వాటిల్లే ప్రమాదం ఏర్పడటంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. తుపాన్ ప్రభావం అధికంగానే ▶ 3లో

పదవుల పంపకంలో
సందిగ్ధం

- పాలకపక్ష ఎమ్మెల్యేలకు తలనొప్పిగా మారిన వైనం
- తేలని 'ఒడా ఛైర్మన్' వ్యవహారం
- ఎవరికి వారే ప్రయత్నాలు..
- నేతలపై తీవ్రస్థాయిలో ఒత్తిళ్లు

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

నామినేటెడ్ పదవుల పంపకం పాలకపక్ష ఎమ్మెల్యేలకు తలనొప్పిగా మారాయి. మూడు పార్టీలతో ఏర్పాటైన కూటమికి ఇప్పుడే అసలైన చిక్కులు ఎదురవుతున్నాయి. ఎన్నికల్లో కష్టపడి పనిచేసిన వారికి ఏదో రకంగా ప్రాధాన్యత ఇవ్వడం సహజం. ఇప్పటికే ఇద్దరు కీలక నేతలకు రాష్ట్రస్థాయి పదవులు దక్కాయి. అలా పార్టీ జిల్లా అధ్యక్షుడు నూకసాని బాలాజీకి టూరిజం బోర్డు ఛైర్మన్‌గానూ, కొండపి పార్టీ బాధ్యతలు చూసిన దామచర్ల సత్యకు మారిటైం బోర్డు ఛైర్మన్‌గా ఇచ్చిన సంగతి తెలిసిందే. తర్వాత కొన్ని కార్పోరేషన్ల ఛైర్మన్లను ప్రకటించగా రాష్ట్రస్థాయిలో పార్టీ కోసం పని చేసిన జిల్లాకు చెందిన ముగ్గురికి పదవులు దక్కాయి. తెలుగు రైతు రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డికి వ్యవసాయ కమిషన్ ఛైర్మన్‌గానూ, కల్చరల్ విభాగం ఛైర్మన్‌గా తేజస్వినికి అవకాశం వచ్చింది. జనసేన నుంచి మాల కార్పొరేషన్ ఛైర్మన్ పదవి కూడా జిల్లా వాసికే దక్కింది. అయితే వీరంతా నియోజకవర్గ స్థాయిలో అభ్యర్థుల గెలుపు కోసం క్రియాశీలకంగా లేకపోయినా రాష్ట్రస్థాయిలో పార్టీ అవసరాలకు అనుగుణంగా కార్యక్రమాలు నిర్వహించారు. దీంతో వీరికి అవకాశం కల్పించారు. నియోజకవర్గాల్లో అభ్యర్థుల గెలుపు కోసం పనిచేసిన ద్వితీయశ్రేణి నేతలు, ముఖ్య నేతలు ఇప్పుడు ఏ పదవి లేకుండా ఉండిపోయారనే చర్చ సాగుతోంది. రాష్ట్ర స్థాయిలో అన్నీ అయిపోయాయి. అందరికీ నిరాశే మిగిలింది. ఇక జిల్లా స్థాయిలో ఉన్న పిడిసిసి బ్యాంకు, డీసీఎంఎస్, పొగాకు ఉత్పత్తిదారుల సమాఖ్య వంటివి ఉన్నాయి. జిల్లా డెయిరీ కూడా మూతపడింది. ఇక్కడ పాలకవర్గం పెట్టే వీల్లేకుండా పోయింది. ఇక మరో కీలకమైన ఒడా ఛైర్మన్ పోస్టుకు ఎక్కువ మంది నేతలు ప్రయత్నాలు చేస్తున్నారు. దీన్ని ఎవరికి ఇవ్వాలనే దానిపైనే ఎమ్మెల్యేలు తలపట్టుకుంటున్నారు. ఆరు నియోజకవర్గాల పరిధిలో ఉన్న ఈ ఛైర్మన్ పదవి కోసం రెండు వారాలుగా కుస్తీలు పడుతున్నారు. గత వైసిపి ప్రభుత్వం ఒంగోలుకు చెందిన మహిళకు అవకాశం ఇచ్చారు. ఇప్పుడు ఎవరికి అనేది స్పష్టత లేదు. ఒంగోలు నుంచే 10 మంది వరకూ ఆశిస్తున్నారు. దీంతో ఎవరికి న్యాయం చేయాలో తెలియక ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ కూడా సందిగ్ధంలో పడ్డారు. సామాజిక అంశాలు, పార్టీలో సీనియారిటీ, పార్టీకి కష్టకాలంలో ఉన్న నేతలు ఎవరు? ఇలా అనేక కోణాల్లో పరిశీలన చేయాల్సి ఉంది. దీంతో ఎవరికిచ్చినా మిగతా వాళ్లు అసంతృప్తి చెందుతారనే భావనలో దామచర్ల ఉన్నారు. పార్టీ అధిష్టానం నిర్ణయం తీసుకుంటే మంచిదనే అభిప్రాయానికి ఆయన వచ్చారు. ఈ తరుణంలో దర్శి మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు పేరు బాగా వినిపిస్తోంది. ఆయన పేరే దాదాపుగా ఖరారైందనే చర్చ నడుస్తోంది. అధికారికంగా ▶ 3లో

మాట్లాడుతున్న కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్

రైతుల సమస్యలు
సత్వరమే పరిష్కరించేలా చర్యలు

- 'జడ్పీ'లో కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా, గుంటూరు

రైతు పక్షపాతిగా కూటమి ప్రభుత్వం ప్రత్తి కొనుగోలుతో పాటు, రైతాంగ సమస్యలను సత్వరమే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నామని కేంద్ర గ్రామీణాభివద్ధి, కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశం గుంటూరులోని జడ్పీ హాలులో జిల్లా ప్రజా పరిషత్ ఛైర్‌పర్సన్ కత్తెర హెన్రీ క్రిస్టీనా అధ్యక్షతన శనివారం జరిగింది. మంత్రి చంద్రశేఖర్ మాట్లాడుతూ కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా

మాట్లాడుతున్న ఎమ్మెల్సీ లక్ష్మణరావు

మద్దతు ధరకు రైతుల వద్ద పత్తి కొనుగోలుపై ఉన్న సమస్యలు తెలుసుకోగానే తక్షణమే స్పందించి సంబంధిత కేంద్రమంత్రితో మాట్లాడి సీసీఐ కేంద్రాల్లో పత్తి కొనుగోలు ప్రారంభించేలా చర్యలు తీసుకోవటం జరిగిందన్నారు. తేమశాతం వల్ల రైతులకు ఇబ్బంది లేకుండా సాధ్యమైనంత వరకు కొనుగోలు చేయాలని సీసీఐ అధికారులను ఆదేశించటం జరిగిందన్నారు. బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కష్ణప్రసాద్ మాట్లాడుతూ రైట్ టూ ఎడ్యుకేషన్ యాక్ట్ అమలుకు సంబంధించి నిర్లక్ష్యం వహించే ప్రైవేటు విద్యాసంస్థల వివరాలు అందరికీ తెలిసేలా ప్రదర్శించాలన్నారు. రైట్ టు ఎడ్యుకేషన్ యాక్ట్ అమలుకు సంబంధించి క్షేత్రస్థాయిలో ఉన్న ఇబ్బందులు, వివరాలను అందించాలన్నారు. జిల్లా ప్రజా పరిషత్ ఛైర్‌పర్సన్ కత్తెర హెన్రీ క్రిస్టీనా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే గ్రామాల సమగ్ర ఆభివద్ధి కోసం 15వ ఆర్థిక సంఘం నిధులను నేరుగా పంచాయతీ అకౌంట్‌లకే జమ చేయటం జరిగిందన్నారు. గత ప్రభుత్వం పంచాయితీ నిధులను దారి మళ్లించి ▶ 2లో

నిరసనలో మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి హనీఫ్

అదానీ అక్రమాలపై
సిట్టింగ్ జడ్జితో విచారణ చేయించాలి

సిపిఎం జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్ ▲ 8లో

విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న మంత్రులు గొట్టిపాటి, స్వామి

గురుకుల పాఠశాలలో
మంత్రుల ఆకస్మిక తనిఖీ ▲ 8లో

రైతుల సమస్యలు

సత్వరమే పరిష్కరించేలా చర్యలు

(మొదటిపేజీ తరువాయి)

గ్రామాల్లో అభివద్ధి కుంటుపడేలా చేసిందన్నారు. ప్రాధాన్యత క్రమంలో అన్ని గ్రామాల్లో అభివద్ధి పనులకు నిధులు కేటాయించటం జరుగుతుందన్నారు.

శాసనమండలి సభ్యులు కేఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ ప్రభుత్వ కార్యక్రమాల్లో ప్రోటోకాల్ అధికారులు పాటించేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా పరిషత్ కార్యాలయం భవనం నిర్మాణానికి నిధులు మంజూరుకు కేంద్రమంత్రి చొరవ చూపాలన్నారు. అర్హత ఉన్న కౌలు రైతులకు సీసీఆర్సీ కార్డుల మంజూరుతో పాటు బ్యాంకుల ద్వారా రుణాలు మంజూరు చేయాలన్నారు. కాకుమానులోని బాలికల వసతి గహానికి తక్షణమే నీటి సౌకర్యం కల్పించాలన్నారు. గుంటూరు ఛానల్ ఆధునీకరణ పనుల భూసేకరణ ప్రక్రియకు వెంటనే నిధులు మంజూరు చేసి పనులు త్వరితగతిన ప్రారంభించాలన్నారు.

వేమూరు శాసనసభ్యులు నక్కా ఆనంద్ బాబు మాట్లాడుతూ డెల్టా ప్రాంతంలో వరి కోతలు ప్రారంభమైనందున వెంటనే ధాన్యం సేకరణ కేంద్రాలు ప్రారంభించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. బాపట్ల జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్ మాట్లాడుతూ ధాన్యం సేకరణ కేంద్రాలు మంగళవారం లోపు ప్రారంభించేలా అన్ని ఏర్పాట్లు సిద్ధం చేయటం జరిగిందన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వైద్యులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటామన్నారు.

సమావేశంలో వైద్యారోగ్యశాఖ అధికారులు మాట్లాడుతూ ఆకస్మికంగా గుండెనొప్పి వస్తే సమీప ఆరోగ్య కేంద్రాలకు వెళితే అక్కడ ఈసీజీ తీసి రిపోర్టును గుండెజబ్బుల నిపుణులకు పంపుతారని, అది గుండెనొప్పి అని నిర్ధారణయితే వెంటనే రూ.45 వేల విలువ కలిగిన మందును వైద్యులు ఉచితంగా అందించటం జరుగుతుందన్నారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఈ వైద్యసేవలు అందుబాటులో ఉన్నాయని, ఇప్పటివరకు గుండె నొప్పి వచ్చిన 200 మందిలో 185 మందికి వైద్యసేవలు అందించి కాపాడటం జరిగిందన్నారు. అదేవిధంగా 70 సంవత్సరాలు దాటిన వారికి ఆయుష్మాన్ ఆరోగ్య కార్డులు అందిస్తున్నారని, 18 సంవత్సరాల లోపు విద్యార్థులకు పూర్తి వైద్య పరీక్షలు జరుగుతున్నాయని, 18 సంవత్సరాలు దాటిన వారికి కాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిస్తున్నారన్నారు. ప్రజలు వీటిని సద్వినియోగం చేసుకునేలా ప్రజాప్రతినిధులు అవగాహన కల్పించాలన్నారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి, లోక్ సభ ప్యానెల్ స్పీకర్, బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కష్ణ ప్రసాద్, శాసన మండలి సభ్యులు మురుగుడు హనుమంతరావు, చంద్రగిరి ఏసురత్నం, మర్రి రాజశేఖర్, శాసనసభ్యులు బూర్ల రామాంజనేయులు, పల్నాడు జిల్లా సంయుక్త కలెక్టర్ జి సూరజ్ భరద్వాజ్ ధనుంజయ్, అసిస్టెంట్ కలెక్టర్ పవార్ స్వప్నిల్ జగన్నాథ్, జిల్లా పరిషత్ సీఈఓ జ్యోతిబసు, ఉమ్మడి గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల అధికారులు జడ్పీటీసీలు, ఎంపీపీలు పాల్గొన్నారు.

మహారాజశ్రీ దరిశి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.P. No. 6/2024

తూమాటి రఘునాథ్ ... పిటీషనర్

Vs

దేసుజాలేశ్వర రావు వగైరాలు ... రెస్పాండెంట్స్

To:

1వ రెస్పాండెంట్: దేసుజాలేశ్వరరావు, S/o. వెంకట సుబ్బారావు, వయసు 49 సం॥, హిందు,వ్యాపారం,**R/o.** చింతలపాలెం రోడ్, సాయిబాబా గుడి దగ్గర, దరిశి టౌన్, దరిశి మండలం, ప్రకాశం జిల్లా.

7వ రెస్పాండెంట్: గొర్రెపాటి వెంకటేశ్వరరావు, **S/o.** కోటేశ్వరరావు, వయసు 53 సం॥, హిందు, భారత్ పెట్రోల్‌బంకు దగ్గర, సంగం మిల్క్ పాయింట్ ప్రక్కన, అద్దంకి రోడ్, దరిశి టౌన్ మరియు మండలం, ప్రకాశం జిల్లా.

16వ రెస్పాండెంట్: ఊట్ల వెంకటేశ్వర్లు, **S/o.** వెంకట సుబ్బయ్య, వయసు 40 సం॥, హిందు, **R/o.** కెల్లంపల్లి గ్రామం, ముండ్లమూరు మండలం, ప్రకాశం జిల్లా.

అను మీరు పై కేసులో 1,7, మరియు 16వ రెస్పాండెంట్స్ అయి ఉండి ఎన్నిసార్లు కోర్టు వారి నుండి నోటీసులు జారీ చేసిననూ, మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున, కోర్టు వారి ఉత్తర్వులు మేరకు మీకు తెలియజేయునది ఏమనగా పై కేసు వాయిదా తేది **29-11-2024** అయి ఉన్నందున ఆ రోజు ఉదయం గం॥10-30 ని॥లకు పై కోర్టుకి మీరు గాని మీ వకీలు ద్వారా గాని హాజరై మీకుగల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని ఎడల మీ పరోక్షంలో కేసు విచారణ జరుగును అని తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా తేది : 29-11-2024

ఇట్లు
గువ్వల శ్రీనివాసులరెడ్డి
పిటీషనర్ తరుపు న్యాయవాది,
దరిశి, ప్రకాశం జిల్లా.
సెల్: 9346917985

స్థలం: దరిశి
తేది: 23-11-2024

మహారాజశ్రీ ఒంగోలు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

OS No : 5/19

నలమోతు రాఘవరావు వగైరాలు ...వాదులు
వర్సెస్
నలమోతు అంజమ్మ వగైరాలు .... ప్రతివాదులు

నోటీసు

To

D7) సుంకర నరసింహారెడ్డి, S/o శీతారాంరెడ్డి, ఖైరతాబాద్, ఆనంద నగర్ కాలనీ, శాంతి అపార్ట్ మెంట్ ,ఫ్లాట్ నెంబర్ 204, హైదరాబాద్. N/O ఇనమన మెళ్ళురు, మద్దిపాడు మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబర్ గల దావాలో మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపించిననూ జారీ కాబడి యుండలేదు. కానా శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు తెలియజేయునది ఏమనగా తేది:29-11-2024న ఉదయం 10:30కి పై కోర్టులో మీరు స్వయంగా గాని లేదా వకీలు ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకోనేది లేనియెడల మీ పరోక్షమున తీర్మానించ బడునని తెలియజేయడమైనది.

ఇట్లు
చుండూరి వెంకట్రావు
మోరుబోయిన కోటయ్య
పసుపులేటి గోపాలరావు
పేర్ల మల్లిఖార్జునరావు
అడ్వకేట్స్ జిల్లా కోర్టు ఎదురు, ఒంగోలు
సెల్ : **9440510269**

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు,ఒంగోలు

I.A.No.1636/2022

O.S.No.1128/2021

పోలిబోయిన యోగి చంద్రకళ ... పిటిషనరు
Vs
బొమ్మిశెట్టి నరేష్ బాబు ... రెస్పాండెంటు

To.

బొమ్మిశెట్టి నరేష్ బాబు,
S/o. రామమోహన్ రావు, జూనియర్ అసిస్టెంటు,
ZP హైస్కూల్ , ఉప్పుగుండూరు గ్రామం,
N.G. Padu (M), ప్రకాశం జిల్లా,
ప్రస్తుతం : రిసైడింగ్, కర్నూల్ రోడ్డు,
ఒంగోలు, ప్రకాశం జిల్లా

పై నెంబరు కేసులో మీ ఇంటిపేరును మార్చవలెనని మరి ఇతర ప్రార్ధనలతో పిటిషను దాఖలు చేయగా కోర్టు వారి ఉత్తర్వుల మేరకు నోటీసులు పంపిననూ తీసుకొనక కాలయాపన చేయి చుండుటచేత మీకు పేపరు పబ్లికేషను నోటీసు జారీ చేయించు లాగున తేది 12-12-2024 కు వాయిదా వేసియున్నారు. కావున మీరు తేది:12-12-2024 ఉదయం: 10-30 గం.లకు పై కోర్టు వారి ఎదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలియపరచగలరు. లేని ఎడల మీ పరోక్షమున తీర్మానించబడును.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఒంగోలు
తేది : 23-11-2024

ఇట్లు
కోలా శివ ప్రసాద్
చావలి రమేష్ బాబు
పిటిషనర్ తరపు న్యాయవాదులు,
ఒంగోలు, ప్రకాశం జిల్లా.

ఒరిజినల్ డాక్యుమెంట్లు పోయినవి

నల్లూరి సుధాకర్ రావు, తండ్రి (లేటు) సీతారామయ్య, వయస్సు 55సం.లు, సుందర్ నగర్, ఒంగోలు టౌను, ప్రకాశంజిల్లా, అను నేను తెలియ జేయునది ఏమనగా.

నా తల్లిగారైన నల్లూరి నారాయణమ్మ గారి తాలూకా చీరాల సబ్ రిజిస్టర్ ఆఫీస్ పరిధిలో రిజిస్టరు కాబడిన డాక్యుమెంటు నెం.1264/2016 మరియు 1265/2016 తేది.18-03-2016 మరియు నా భార్య అయిన నల్లూరి సరిత తాలూకా ఒంగోలు సబ్ రిజిస్టర్ ఆఫీస్‌పరిధిలో రిజిష్టరు కాబడిన డాక్యుమెంటు నెం.2480/2014 మరియు 2481/2014 తేది 20-03-2014ర్లు గల డాక్యుమెంట్లు తీసుకొని కమ్మపాలెంలో ఉంటున్న మా చిన్న మామ గారి ఇంటికి వెళ్లి ఈ ప్లాట్లు అమ్మకం గురించి మాట్లాడి తిరిగి నేను రైల్వే స్టేషను రోడ్డులో కొద్ది దూరం పోయి చూసుకొనగా డాక్యుమెంట్లు కవరు కనిపించలేదు. మార్గమధ్యంలో సదరు డాక్యుమెంట్లు ఎక్కడో పడిపోయినవి. సదరు డాక్యుమెంట్లు పోయిన విషయం గమనించి నేను చుట్టు ప్రక్కల అంతా వెతికి, అందరిని విచారించినాను. కానీ దొరకలేదు. కావున సదరు డాక్యుమెంట్లు ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది చిరునామా గాని ఫోన్ నెంబర్ గాని తెలియపరచవలసిందిగా కోరుచున్నాము

ఇట్లు
నల్లూరి సరిత
W/o నల్లూరి సుధాకర్‌రావు
నల్లూరి సుధాకర్‌రావు
తండ్రి సీతారామయ్య (లేటు)
సుందర్ నగర్, ఒంగోలు టౌన్, ప్రకాశం జిల్లా
సెల్ : **7075353599**

మహారాజశ్రీ అద్దంకి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

E.P. No.62/2018

IN

O.S.No : 62/1999

1.ఓగిరాల హనుమంతరావు (died) & others
...... డి.హెచ్.ఆర్స్
Vs.
1.ఆలూరి వెంకటసుబ్బారావు (died) & others
.... జె.డి.ఆర్స్

ప్రకటన.

To

ఆలూరి శ్రీలత W/o వెంకటసుబ్బారావు
(2nd J.D.R.) ఫ్లాట్ నెంబరు-401,
అమూల్య రెసిడెన్సి ఆపార్ట్ మెంట్,
శ్రీనివాసనగర్ కాలనీ, కర్నూల్ రోడ్,
ఒంగోల్-523 202, ప్రకాశం జిల్లా.

పై ఇ.పి.లో మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపినప్పటికి దురుద్దేశ్యపూర్వకముగా తీసుకొనక తిరిగి పంపుచున్నందువలన మీకు పై ఇ.పి. లో నోటీసును ఈ ప్రకటన ద్వారా కోర్టువారు జారీ చేసి మీ హాజరు నిమిత్తం పై ఇ.పి ను తేది. 02-12-2024 నకు వాయిదా వేశారు. కావున మీరు ఆ తేదిన ఉదయం గం.10-30 ని.లకు పై కోర్టువారి ఏదుట స్వయముగాగాని వకీలు ద్వారాగాని హాజరై పై ఇ.పి.లో మీ ఆక్షేపణలను తెలియజేయవలెను. లేని ఏడల పై ఇ.పి.ను మీ పరోక్షమందు తీర్మానించదరని తెలియ జేయడమయినది.

వాయిదా తేది : 02-12-2024

// శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో //

వజ్రాల అంజిరెడ్డి,
మారం శ్రీనివాసరావు,
తాడికొండ ప్రసాద్ బాబు.
డి.హెచ్.ఆర్స్ తరుపు న్యాయవాదులు,
అద్దంకి

మహారాజశ్రీ అద్దంకి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No: 30/2024

Between:
మామిళ్ళపల్లి విజయలక్ష్మి ...... వాది
Vs
పాలేరు వెంకటేశ్వర్లు మరియు నలుగురు
......ప్రతివాదులు

To
1) చిగురుపాటి సుబ్బారావు
తండ్రి శేషయ్య, (2వ ప్రతివాది)
2) చిగురుపాటి శ్రీమన్నారాయణ
తండ్రి సుబ్బారావు, (3వ ప్రతివాది)
3) చిగురుపాటి మాధవరావు
తండ్రి సుబ్బారావు,(4వ ప్రతివాది)
4) చిగురుపాటి పద్మావతి
భర్త మాధవరావు (5వ ప్రతివాది)

2 నుండి 5 వరకు ప్రతివాదుల చిరునామా :
రాచపూడి (గ్రామం) మరియు (పోస్టు), కొరిశపాడు (మండలం), బాపట్ల(జిల్లా)

పై నంబరు దావాను వాది దావా పరిహారములు పొందు నిమిత్తం దాఖలు చేసి యున్నారు. సదరు దావాలో 2 to 5 ప్రతి వాదులైన మీరు ఇందును గూర్చి మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు పంపినప్పటికీ తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ పత్రిక ప్రకటన ద్వారా సమనులు జారీ చేయవలసినదిగా శ్రీ కోర్టు వారు ఉత్తర్వులు ఇచ్చియున్నారు. ఇందు నిమిత్తమై మీకు ఏమైనాను అభ్యంతరములు ఉన్న యెడల 10-12-2024వ తేది ఉదయం 10:30 నిమిషములకు పై కోర్టు వారు ఎదుట స్వయముగా గానీ, వకీలు ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపవలెను. లేనిచో మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడునని ఇందు మూలముగా తెలియజేయడమైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

అద్దంకి :
తేది :23-11-2024

ఇట్లు
D.హయగ్రీవాచారి
అడ్వకేట్, అద్దంకి
సెల్ నెం : **9885874645**

In The Court of The senior Civil Judge, Kavali.

E.P.No : 5/2023

B.O.S.No : 370/2014

Between :
J.Subhashini - DHR
Vs
G.Nancharamma - JDR

To,
Garika Nancharamma, W/o **Chandram,**
Door No.1-5-35. Railpet 4th ward,
Bhavarajuthota, Bapatla town. అనువారికి,

U /or 21, Rul 54 CPC నోటీసు నిమిత్తం **తే12-12-2024ది** కి వాయిదా వేయబడి ఉన్నది. ఆ దినం **పగలు 10.30 గం॥లకు** పై కోర్టు వారి ఎదుట మీరు హాజరై, అక్షేపణలు తెలుపు కొనవలెను. లేని యెడల నీ పరోక్షమందు ఎక్స్ పార్టీగా తీర్మా నించబడును.

ఇట్లు,
N.S. కిరణ్ కుమార్,
DHR తరుపు న్యాయవాది, కావలి.

మహారాజశ్రీ పొదిలి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఓ.ఎస్.నెం: 300/2023

గానుగపెంట నారాయణరెడ్డి ... వాది
వర్సెస్
యెనిమిరెడ్డి బాల కోటిరెడ్డి ...ప్రతివాది

To.

యెనిమిరెడ్డి బాల కోటిరెడ్డి,
తండ్రి అంకిరెడ్డి, బ్యాంకు కాలనీ,
విశ్వనాధపురం, పొదిలి, ప్రకాశం జిల్లా.

దావా సమను

పై నెంబరు వాది దావా ప్రామిసరీ నోట్ల పరిహారమును రాబట్టే నిమిత్తం డిక్రీ కోరి నీ మీద దావాను పై వారి కోర్టులో దాఖలు చేయగా ప్రతివాది అయిన మీకు దావా సమను జారీ నిమిత్తము తేదీ: 18-12-2024నకు వాయిదా కలదు. సదరు తేదీన మీరు ఉదయం గం.10:30 నిమిషములకు పై వారి కోర్టులో హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేనియెడల మీ పరోక్షమున దావాను తీర్మానించ బడును తెలుసుకొనవలయును.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేదీ: 18-12-2024

ఇట్లు
తాటికొండ రామ మోహన్‌రావు,
వాది తరపు అడ్వకేట్,
పొదిలి, ప్రకాశం జిల్లా.
సెల్ : **9885636729.**

మహారాజశ్రీ పొదిలి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఓ.ఎస్.నెంబర్ 335/2023

కారంశెట్టి వెంకట గురు మధు సూదనరావు ... వాది
వర్సెస్
మాకినేని అమర సింహం ... ప్రతివాది

To,

మాకినేని అమర సింహం తండ్రి వెంకట నరసింహం, పెట్రోల్ బంకు దగ్గర,
చిన్న బస్టాండు, ఒంగోలు రోడ్డు, పొదిలి,
ప్రకాశం జిల్లా.

దావా సమను

పై నెంబర్ వాది దావా ప్రాంసరీ నోట్ల పరిహారం రాబట్టే నిమిత్తం డిక్రీ కోరి నీ మీద దావాను పై వారి కోర్టులో దాఖలు చేయగా ప్రతివాది అయిన మీకు దావా సమను జారీ నిమిత్తము తేది:07-01-2025 నకు వాయిదా కలదు. సదరు తేదీన మీరు ఉదయం గం.10:30 ని.లకు పై వారి కోర్టులో హాజరై మీ ఆక్షేపణలు తెలుపవలసినది. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడిన ఇందుమూలముగా తెలుసు కొనవలయును.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేదీ:07-01-2025

ఇట్లు
తాటికొండ రామ మోహన్‌రావు,
వాది తరపు అడ్వకేట్,
పొదిలి, ప్రకాశం జిల్లా.
సెల్ : **9885636729.**

మహారాజశ్రీ పొదిలి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఓ.ఎస్.నెంబర్ 336/2023

కారంశెట్టి వెంకట గురు మధు సూదనరావు ... వాది
వర్సెస్
మాకినేని అమర సింహం ...ప్రతివాది

To,

మాకినేని అమర సింహం
తండ్రి వెంకట నరసింహం, పెట్రోల్ బంకు దగ్గర,
చిన్న బస్టాండు, ఒంగోలు రోడ్డు, పొదిలి,
ప్రకాశం జిల్లా.

దావా సమను

పై నెంబర్ వాది దావా ప్రాంసరీ నోట్ల పరిహారం రాబట్టే నిమిత్తం డిక్రీ కోరి నీ మీద దావాను పై వారి కోర్టులో దాఖలు చేయగా ప్రతివాది అయిన మీకు దావా సమను జారీ నిమిత్తము తేది:10-01-2025నకు వాయిదా కలదు. సదరు తేదీన మీరు ఉదయం గం.10:30 ని.లకు పై వారి కోర్టులో హాజరై మీ ఆక్షేపణలు తెలుపవలసినది. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడిన ఇందుమూలముగా తెలుసు కొనవలయును.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేదీ:10-01-2025

ఇట్లు
తాటికొండ రామ మోహన్‌రావు,
వాది తరపు అడ్వకేట్,
పొదిలి, ప్రకాశం జిల్లా.
సెల్ : **9885636729.**

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

ఒంగోలు డీఎస్పీ రాయపాటి శ్రీనివాసరావు

ప్రజాశక్తి-శింగరాయకొండ

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఒంగోలు డీఎస్పీ రాయపాటి శ్రీనివాసరావు అన్నారు. శనివారం శింగరాయకొండ మలినేని సుశీలమ్మ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ సైబర్ క్రైమ్స్ పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలు, ఫేక్ కాల్స్ పట్ల జాగ్రత్త పాటించడం, ఫేస్బుక్, ట్విట్టర్, వాట్సాప్ అకౌంట్‌లకు వచ్చే అనుమానిత లింక్స్, మెసేజుల పట్ల జాగ్రత్త వహించాలన్నారు. మహిళలు మరియు విద్యార్థులపై జరుగుతున్న నేరాలపై పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలు, మహిళలపై, విద్యార్థులపై జరిగే నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. రోడ్డు ప్రమాదాలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రతి ఒక్కరూ విధిగా హెల్మెట్ ధరించి ఉండాలని, ప్రతి ఒక్కరూ లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. మాదకద్రవ్యాలు రవాణా చేసే వ్యక్తులకు సహకారం అందించకూడదన్నారు. అనంతరం శింగరాయకొండ సర్కిల్ కార్యాలయంలో మహిళా పోలీసులతో పోలీసు సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐ సిహెచ్.హజరత్తయ్య, ఎస్ఐ బి.మహేంద్ర, కళాశాల డైరెక్టర్ ఏజీకే మూర్తి, ఎంబీఏ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాచకొండ శ్రీనివాసరావు, ఏవో వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

నాగులుప్పలపాడు: సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ బి.శ్రీకాంత్ తెలిపారు. శనివారం మండలంలోని నిడమానూరు గ్రామంలో కూనం రామిరెడ్డి జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులకు సైబర్ నేరాలు, ప్రమాదాలు, చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా తగిన జాగ్రత్తలు పాటించాలన్నారు. గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. బాలికలపై నేరాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కంభం రూరల్: స్థానిక వాసవి విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థులకు సైబర్ నేరాలపై, మద్యపానం, మత్తు పదార్థాల వల్ల కలిగే దుష్ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ బి.నరసింహారావు మాట్లాడుతూ మహిళలపై అత్యాచారాల నిర్మూలనకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వాసవి విద్యాసంస్థల ప్రిన్సిపాల్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డీఎస్పీ రాయపాటి శ్రీనివాసరావు

కొండపి: సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని కొండపి సర్కిల్ సిఐ జి.సోమశేఖర్ అన్నారు. శనివారం మండలంలోని కె.ఉప్పలపాడు ప్రభుత్వ పాఠశాలలో సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ మహిళలు సమాజంలో అన్నింట్లో ముందు ఉన్నారన్నారు. కానీ సైబర్ నేరాలలో చిక్కుకుంటున్నారని, వీటి పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో కొండపి ఎస్ఐ ప్రేమకుమార్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

బెల్టు షాపులు నిర్వహిస్తే క్రిమినల్ చర్యలు: సీఐ

ప్రజాశక్తి-కొండపి

సిఐ సోమశేఖర్

కొండపి సర్కిల్ పరిధిలో కొండపి, మర్రిపూడి, పొన్నలూరు, మండలాల్లో ఎవరైనా బెల్ట్ షాపులు నిర్వహిస్తే క్రిమినల్ చర్యలుతో పాటు వారు ఏ షాపు వద్ద నుంచి అయితే కొంటున్నారో సంబంధిత షాప్ యజమానులను కూడా ముద్దాయిలుగా కేసులో చేర్చడం జరుగుతుందని కొండపి సర్కిల్ సిఐ జి.సోమశేఖర్ తెలిపారు. శనివారం కొండపి సర్కిల్ కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ వైన్‌షాప్ యజమానులు ఖచ్చితంగా ఏ ఒక్కరికి బెల్ట్ షాపు నిర్వహణ కొరకు మద్యం సరఫరా చేయకూడదన్నారు. ఎవరైనా చట్టాన్నితక్రమించి ఈ విధమైన చర్యలకు పాల్పడినట్లయితే షాపు యజమానులపై కూడా కేసు నమోదు చేయడం జరుగుతుందన్నారు. మూడు మండలాల పరిధిలో ఎవరైనా బెల్ట్ షాపులు నిర్వహిస్తున్నట్లయితే సదరు విషయాన్ని ఈ క్రింది నంబర్లకు తెలియపరచాలని, చెప్పినవారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.

విద్యార్థులకు చట్టాలపై అవగాహన అవసరం

గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఓంకార్

ప్రజాశక్తి-కంభం రూరల్

స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గిద్దలూరు న్యాయ సేవ అధికారి సంస్థ ఆధ్వర్యంలో శనివారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఏ.ఓంకార్ విద్యార్థులను, అధ్యాపకులను ఉద్దేశించి మాట్లాడుతూ చట్టాలపై విద్యార్థులు అవగాహన పెంచుకోవడంతో పాటు క్రమశిక్షణ, చక్కని అధ్యయనం ద్వారా అభ్యున్నతి సాధించాలని ఆకాంక్షించారు. వేధింపుల నిరోధానికి చట్టాలు ఉన్నాయని వివరించారు. చదివే వయసులో ప్రేమ పేరుతో కొందరు భవితవ్యాన్ని కోల్పోతున్నారని ఇటీవల కాలంలో మైనర్ బాలికలు బాలురు అదృశ్యం అవుతున్నట్లు ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. ర్యాగింగ్, ఫోక్సో తదితర చట్టాల గురించి జడ్జి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐఓ ఎ.సైమన్ విక్టర్, ఎంఈఓ మాల్యాద్రి, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, లీగల్ వాలంటీర్లు, ఎన్జీవోలు చిట్లూరి ఏలియా, యోబు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జూనియర్ సివిల్ జడ్జి ఓంకార్

మహిళా చట్టాలపై అవగాహన

విధాన సే సమాధాన్ కార్యక్రమంలో భాగంగా స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మహిళలకు చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జాతీయ మహిళా కమిషన్, జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గిద్దలూరు జూనియర్ సివిల్ కోర్టు జడ్జి పి.ఓంకార్ పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఏ.కిరణ్, ఎంపీడీవో వీరభద్రాచారి, ఎంపీపీ చెగిరెడ్డి తులసమ్మ, ఎస్ఐ బి.నరసింహారావు, అడ్వకేట్‌లు జహీరాభి, సత్య సులోచన, ఈవోఆర్‌డీ విజయలక్ష్మి, సీడీపీవో నీలోఫర్, మహిళలు పాల్గొన్నారు.

తుపాన్ హెచ్చరికలతో రైతుల్లో భయాందోళన

(మొదటిపేజీ తరువాయి)

ఉంటుందని వాతావరణశాఖ అధికారులు చెబుతున్న క్రమంలో చేతికి అంది వచ్చేదశలో ఉన్న వరిపైరును కాపాడుకోవడం ఎలా.? అనే విషయమై రైతుల్లో ఆందోళన నెలకొంది.

జిల్లాలో ఖరీఫ్‌లో వరి సాధారణ సాగు విస్తీర్ణం 2.57 లక్షల ఎకరాలు కాగా ఈ ఏడాది 2.21 లక్షల ఎకరాల్లో వరి సాగు చేశారు. గత సెప్టెంబర్ వరదల కారణంగా జిల్లాలో సుమారు 70 వేల ఎకరాల్లో వరిపైరుకు నష్టం వాటిల్లింది. ప్రస్తుతం ఒక్క రేపల్లె డివిజన్‌లోనే లక్ష ఎకరాల్లో సాగు చేసిన వరి పైరు కొంత కోతకు రాగా మరి కొంత మరో రెండు వారాల్లో కోతలకు వస్తుంది. ఇప్పుడు తుపాను ప్రభావంతో కోతకు సిద్ధంగా ఉన్న సుమారు 50 వేల ఎకరాల వరి పైరుకు నష్టం వాటిల్లే అవకాశం ఉంది. దీంతో రైతులు కోతలు ప్రారంభించారు. నూర్పిడి మిషన్లు తెప్పించి ధాన్యాన్ని కాపాడుకునే ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రస్తుతం తుపాను కారణంగా బాగా ఈదురు గాలులు వీచే ప్రమాదం ఉండటంతో కోతకు వచ్చిన వరి పైరు నేల కొరిగే ప్రమాదం ఉంది. కంకె పోసుకుని గింజ గట్టిపడుతున్న వరి కూడా నేలకు ఒరిగే ప్రమాదం ఉంది. తుపాను ప్రభావంతో కనీసం వారం రోజుల పాటు వర్షాలతో పాటు వరదలు వచ్చే ప్రమాదం ఉంది. లోతట్టు ప్రాంతాల్లో ఉన్న వరి పైరు ఎక్కువ రోజులు నీట మునిగిపోయే పరిస్థితులుంటాయి. వరి పైరు ఎక్కువ రోజులు నీటిలో ఉంటే ధాన్యం రంగు మారుతుంది. మొలకలు వస్తాయి. తాలు కంకెలు ఏర్పడతాయి. వేమూరు, రేపల్లె, బాపట్ల నియోజకవర్గాల పరిధిలో వరి సాగు చేసిన రైతులు అపారంగా నష్టపోయే పరిస్థితులు ఏర్పడ్డాయి. కొందరు రైతులు తుపాన్ ప్రభావం వరి పైరుపై పడక ముందే వరి కోతలు పూర్తి చేయాలని భావించి కంబైన్డ్ హార్వెస్టర్ల కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. కానీ అవి రైతుల అవసరాలకు సరిపడా లేకపోవడంతో ఇతర ప్రాంతాల నుంచి వీటిని తెప్పిస్తున్నారు. కొందరు రైతులు కూలీల ద్వారా వరి కోయించి పొలంలోనే కుప్పలు వేస్తున్నారు.

వరి పైరు రక్షణకు సూచనలు

తుపాను ప్రభావం వరి పైరుపై పడకముందే రైతులు తగిన ముందు జాగ్రత్తలు తీసుకోవాలని వ్యవసాయాధికారులు సూచనలు చేస్తున్నారు. కోతకు సిద్ధంగా ఉన్న వరి పంటను కోసి ధాన్యాన్ని రక్షించుకోవాలి. వరి పనలు చేలో పరిచి ఉన్నట్లయితే తక్షణమే కట్టలుకట్టి కుప్పలు వేసుకోవాలి. గింజ గట్టిపడే దశలో వరి పైరు వెన్ను బరువు వల్ల కొద్దిపాటి గాలి, వర్షానికే కణుపుల వద్ద విరిగి నేలకు పడిపోతాయి. ఇలా పడిన దుబ్బులను వెంటనే లేపి నిలబెట్టి కట్టలుగా కట్టాలి. వరద నీరు చేను నుంచి బయటకు వెళ్లేలా బాటలు ఏర్పాటు చేయాలి. పూర్తిగా ఆరని వరి పనలను కుప్పలు వేసేటప్పుడు ఎకరాలకు 25 కిలోల ఉప్పును పనలపై చల్లడం వల్ల గింజలు రంగు మారకుండా, మొలకెత్తకుండా ఉంటాయి.

కీడలపై శ్రద్ధ చూపాలి

ప్రజాశక్తి-శింగరాయకొండ

విద్యార్థులు క్రీడలపై కూడా శ్రద్ధ చూపాలని సిఐ హజరత్తయ్య అన్నారు. శింగరాయకొండ ప్రభుత్వ జూనియర్ కాలేజీలో శనివారం 16 ఈషా గ్రామోత్సవం భారతదేశ క్రీడా స్ఫూర్తి రూరల్ ప్రీమియర్ లీగ్ 2024 క్రీడా పోటీలు ప్రారంభమయ్యాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శింగరాయకొండ సీఐ సిహెచ్.హాజరత్తయ్య, ఎస్ఐ మహేంద్ర పాల్గొని ప్రారంభించారు. ఎంఈవో కత్తి శ్రీనివాసరావు, పిడి ఎన్.టి.ప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా హజరత్తయ్య మాట్లాడుతూ ఆటలపై విద్యార్థులు ప్రత్యేక శ్రద్ధ చూపించడం ద్వారా ఆరోగ్యం, స్నేహం బలపడుతుందన్నారు. క్రీడల ద్వారా ఉద్యోగాలు కూడా సాధించవచ్చన్నారు.

క్రీడాపోటీలను ప్రారంభిస్తున్న సిఐ హజరత్తయ్య

కేబుల్ వైర్ల లారీ దగ్ధం

ప్రజాశక్తి-టంగుటూరు

టంగుటూరు మండలంలోని వల్లూరు గ్రామం సమీపంలో జాతీయ రహదారిపై కేబుల్ వైర్ల లోడుతో వెళ్తున్న లారీ తగలబడింది. ఈ లారీ కలకత్తా నుంచి కేరళలోని కొట్టాయం వెళ్తోంది. సమాచారం అందుకున్న శింగరాయకొండ సిఐ హజరత్తయ్య, టంగుటూరు ఎస్ఐ నాగమల్లీశ్వరరావు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకొని తగల బడుతున్న లారీని ఫైర్ సిబ్బంది సహాయంతో మంటలను అదుపులోకి తెచ్చారు. ట్రాఫిక్‌ని క్రమబద్ధీకరించి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిఐ, ఎస్ఐ పర్యవేక్షించారు.

గోవులను తరలిస్తున్న కంటైనర్ స్వాధీనం

ప్రజాశక్తి-కంభం రూరల్

అక్రమంగా గోవులను తరలిస్తున్న కంటైనర్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కంభంలోని అమరావతి – అనంతపురం జాతీయ రహదారిపై శుక్రవారం రాత్రి హనుమాన్ జంక్షన్ నుంచి అనంతపురంకు గోవులను తరలిస్తున్న కంటైనర్‌ను కంభం ఎస్ఐ బి.నరసింహారావు పట్టుకుఆన్నరు. లారీ డ్రైవర్, క్లీనర్‌ను అదుపులోకి తీసుకున్నారు. కంటైనర్ యజమానిపై కేసు నమోదు చేసి కంటైనర్‌లోని గోవులను గోశాలకు తరలిస్తున్నట్లు కంభం ఎస్ఐ నరసింహారావు తెలిపారు.

మద్యం బాటిళ్లు స్వాధీనం

ప్రజాశక్తి - మార్కాపురం రూరల్

అక్రమ మద్యాన్ని కలిగి ఉన్న వ్యక్తిని శనివారం అరెస్టు చేశారు. స్థానిక శివాలయం వీధిలో నివాసముంటున్న కొండా శ్రీనివాసులు అనే వ్యక్తి తన ఇంట్లో అక్రమ మద్యంను నిల్వ ఉంచుకొని ప్రతిరోజు రాత్రి సమయాల్లో విక్రయిస్తున్నాడన్న సమాచారంతో పోలీసులు తనిఖీలు చేసి నిందితుడి నుంచి 21 మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకున్నారు.

పీసీపల్లి: మండలంలోని పెదయిర్లపాడులో అక్రమంగా మద్యం అమ్ముతున్న వ్యక్తిని అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి పది సీసాలను స్వాధీనం చేసుకున్నట్లు పిసిపల్లి ఎస్ఐ జి.కోటయ్య తెలిపారు. మండలంలో ఎవరైనా అక్రమంగా మద్యం అమ్మితే కఠినంగా శిక్షిస్తామని ఆయన హెచ్చరించారు.

కొండపి: అక్రమంగా మద్యం బాటిళ్లు అమ్ముతున్న వ్యక్తిని అదుపులోకి తీసుకున్న సంఘటన మండలంలోని పెరిదేపి గ్రామంలో చోటు చేసుకుంది. తాత వెంకట్రావును అదుపులోకి తీసుకొని 13 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు.

పదవుల పంపకంలో సందిగ్ధం

(మొదటిపేజీ తరువాయి)

ఏ నిర్ణయమైతే తీసుకోలేదు. మరోవైపు అక్కడ పోటీ చేసి ఓడిపోయిన పార్టీ ఇన్‌ఛార్జి గొట్టిపాటి లక్ష్మి పేరు కూడా పరిశీలనలో ఉందనే చర్చ సాగుతోంది. ఆమెకు ప్రొటోకాల్ ప్రాధాన్యత ఇవ్వాల్సి ఉన్నందున ఆమె పేరు కూడా పరిశీలనలో ఉంది. మొన్నటివరకూ జనసేన రియాజ్ పేరు కూడా పరిశీలనలో ఉంది. ఎన్నికల సమయంలోనూ రియాజ్‌కు ఏదో కీలక పదవి ఇస్తారనే చర్చ నడిచింది. ప్రస్తుతం ఆయనకూ ఇచ్చే పరిస్థితి కనిపించడం లేదు. ఎవరికి అనేది తేలాల్సి ఉంది. ఇప్పుడు రాజకీయమంతా ఒడా ఛైర్మన్ చుట్టూనే నడుస్తోంది. దామచర్లపైనా తీవ్రంగానే ఒత్తిళ్లు ఉన్నాయి. మూడు పార్టీల నేతలు దీనిపై దృష్టి సారించారు. మంత్రులు కూడా తర్జనభర్జనలో ఉన్నారు. పార్టీ అధిష్టానంపై నెట్టేయడం తప్ప దీని విషయంలో జోక్యం చేసుకుంటే ఇబ్బందులు తప్పవనే భావనకు వచ్చేశారు. ఇక నియోజకవర్గాల్లో మార్కెట్ కమిటీలకు ఛైర్మన్లు ప్రకటించాలి. గ్రంథాలయ సంస్థకూ ఛైర్మన్‌ను నియమించాలి. ఇవన్నీ పెండింగ్‌లోనే ఉన్నాయి. కీలకమైన దేవాలయాలకు పాలకవర్గాలను ప్రకటించాలి. వాటి కోసం చాలా మంది ఎదురుచూస్తున్నారు. ఏదేమైనా నామినేటెడ్ పదవుల పంపకం నేతలకు సవాలుగా మారింది.

స్టడీ మెటీరియల్ అందజేత

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్

శనివారం స్థానిక పూల సబ్బయ్య కాలనీలోని మున్సిపల్ హై స్కూల్‌లో పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌ను అందజేశారు. ఈ సందర్భంగా వైద్యులు దర్శి రామకృష్ణ మాట్లాడుతూ విద్య, విద్యార్థులపై ఉన్న మక్కువ కారణంగా ఈ మెటీరియల్‌కు సొంత నిధులు వెచ్చించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పత్తి వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు కె.వి.రమణారెడ్డి, కె.వెంకటేశ్వరరావు, సుధాకర్, బాదుల్లా, శ్రీనివాసరెడ్డి, ఆదిలక్ష్మి, సువర్చలా రాణి, జయప్రకాష్, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

గుంటూరు ఛానల్ పనులు ప్రారంభించండి

◆ సీఎం చంద్రబాబును కలిసిన ఎమ్మెల్యే ఏలూరి

ప్రజాశక్తి - పర్చూరు, మార్టూరు రూరల్

పర్చూరును సస్యశ్యామలం చేసే గుంటూరు ఛానల్ పనులు ప్రారంభించాలని ముఖ్యమంత్రి చంద్రబాబును పర్చూరు, పత్తిపాడు ఎమ్మెల్యేలు ఏలూరి సాంబశివరావు, బూర్ల రామాంజనేయులు కోరారు. సీఎం చంద్రబాబును శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి మాట్లాడుతూ గుంటూరు ఛానల్ పర్చూరు వరకు పొడిగించే పనులు ప్రారంభిస్తే అనేక గ్రామాలకు తాగునీరు, 50వేల ఎకరాలకు సాగునీరు అందుతుందని అన్నారు. గుంటూరు ఛానల్ అన్నదాతల ఎనిమిది దశాబ్దాల కలని అన్నారు. గతంలో తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో గుంటూరు జిల్లా యామర్రు నుండి పర్చూరు వరకు సుమారు 29.4 కిలోమీటర్లు కాలువ పొడగింపునకు నిధులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారని అన్నారు. తర్వాత వచ్చిన జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం పనులు రద్దు చేసిందన్నారు. భూ సేకరణ చేపట్టి ఈ ఛానెల్ పనులు త్వరితగతిన చేపట్టాలని అన్నారు. ఈ పనులు పూర్తి చేస్తే గుంటూరు, ప్రకాశం జిల్లాలలోని ప్రత్తిపాడు, యద్దపాడు, చిలకలూరిపేట, పెదనందిపాడు, పర్చూరు మండలాల్లోని 50 గ్రామాలకు త్రాగునీరు, 48 వేల ఎకరాలకు సాగునీరు అందించే అవకాశం లభిస్తుందన్నారు. తక్షణమే గుంటూరు ఛానల్ పనులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విషయంపై ముఖ్యమంత్రి చంద్రబాబు సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే ఏలూరి తెలిపారు. ఈ సందర్భంగా విజనరీ లీడర్ అవార్డు పొందిన ఎమ్మెల్యే ఏలూరిని సీఎం అభినందించారు. అవార్డు రావడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు.

చంద్రబాబుతో ఎంఎల్‌ఎ ఏలూరి సాంబశివరావు

స్వర్ణాంధ్ర లక్ష్యంగా కూటమి ప్రభుత్వం: అనగాని

ప్రజాశక్తి - రేపల్లె

అభివృద్ధి సంక్షేమం లక్ష్యంగా 165రోజుల పరిపాలనలో 165 విజయాలు సాధించినట్లు మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. స్థానిక తెలుగుదేశం కార్యాలయంలో మీడియా ప్రతినిధులతో శనివారం మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 10రోజులుగా అసెంబ్లీ సమావేశాల్లో ఎంతో చర్చ జరిగిందని అన్నారు. ప్రజలకు ఉపయోగపడే విధంగా సంక్షేమం, అభివృద్ధి దిశగా అనేక ప్రజా సంక్షేమ పథకాలపై చర్చలు జరిపి 29బిల్లులు అసెంబ్లీలో ఆమోదించినట్లు తెలిపారు. పెట్టుబడులు పెట్టేందుకు అనేక సంస్థలు ముందుకు రావడం నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పన కల్పించేందుకు అనేక సంక్షేమ కార్యక్రమాలు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విజన్‌తో పరిపాలన సాగుతున్నదని అన్నారు. విజన్ స్వర్ణాంధ్ర 2047 లక్ష్యం దిశగా ప్రభుత్వం ఆలోచనలతో ముందుకు సాగుతున్నదని అన్నారు. వచ్చే సంక్రాంతి నాటికి రాష్ట్రంలో రోడ్ల పరిస్థితి మెరుగవుతుందని అన్నారు. గుంతలు లేని రాష్ట్రంగా అభివృద్ధి చేస్తామని అన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న వారికి వైద్య వరంగా ఆదుకునేందుకు ప్రభుత్వం ముందుకు వస్తున్నదని అన్నారు. అందులో భాగంగా సిఎం సహాయ నిధి నుండి రూ.38లక్షలకు పైగా ఎల్‌ఓసిలు అందజేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు శివప్రసాద్, జి శ్రీనివాసరావు, దేవగిరి రవిశంకర్, ధర్మతేజ, జివి నాగేశ్వరరావు, పంతాని మురళీధరరావు, సాయికుమార్, కె వెంకటేశ్వరరావు, పట్టాభి రామారావు, వెనిగళ్ళ శివ సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

రాష్ట్ర రెవిన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్

26న ధర్నాకు రైతులు తరలిరావాలి: రైతుసంఘం

ప్రజాశక్తి - మార్టూరు, మార్టూరు రూరల్

రైతాంగ సమస్యల పరిష్కారం కోసం ఈనెల 26న బాపట్ల కలెక్టర్ కార్యాలయం వద్ద నిర్వహించనున్న ధర్నాకు రైతులు తరలి రావాలని రైతు సంఘం నాయకులు కోరారు. సంయుక్త కిసాన్ మోర్చా పిలుపు మేరకు ఈనెల 15 నుండి ప్రచార జాతా నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా శనివారం మార్టూరులో జరిగిన ప్రచార జాతాలో రైతు సంఘం జిల్లా నాయకులు కందిమళ్ల రామకోటేశ్వరరావు మాట్లాడారు. కేంద్రంలోని బిజెపి రైతు వ్యతిరేక విధానాలు అవలంబిస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందుకు వంత పాడుతుందని అన్నారు. పార్టీలకు అతీతంగా రైతాంగ సమస్యలు పరిష్కారం కోసం పోరాడాల్సిన అవసరం ఉందని అన్నారు. పంటల ఉత్పత్తి ఖర్చుకు అదనంగా 50శాతం కలిపి గిట్టుబాటు ధరలు ప్రకటించాలనే స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు అమలు చేయాలని కోరారు. పంటల బీమా ప్రీమియం ప్రభుత్వమే చెల్లించాలని అన్నారు. కనీసం ఒక పంటకైనా సాగునీటికి ప్రభుత్వం గ్యారెంటీ ఇవ్వాలని అన్నారు. పెట్టుబడి సాయాన్ని వెంటనే రైతుల ఖాతాలో జమ చేయాలని డిమాండ్ చేశారు. కౌలుదారు రైతులకు కార్డులు, వడ్డీ లేని రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇలాంటి రైతు సమస్యల పరిష్కారం కోసం జరుగుతున్న ధర్నాలో రైతులు పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు బత్తేపల్లి సాంబయ్య, రామారావు, బత్తుల హనుమంతరావు, బి సూరిబాబు, వి కృష్ణమూర్తి, వై రాంబాబు, సాంబయ్య పాల్గొన్నారు.

ప్రచార జాతాలో పాల్గొన్న రైతు సంఘం నాయకులు

గోవాకు ధీటుగా సూర్యలంక బీచ్ అభివృద్ధి

శాసన సభ్యులు నరేంద్రవర్మరాజు

ప్రజాశక్తి - బాపట్ల

గోవాకు ధీటుగా బాపట్ల సూర్యలంక బీచ్ తీర్చిదిద్దుతామని శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ అన్నారు. స్థానిక టిడిపి కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సూర్యలంక బీచ్ సుందర నందనంగా తీర్చిదిద్ది పర్యాటకులను మరింతగా ఆకర్షించేందుకు సౌకర్యాలు కల్పిస్తామన్నారు. బీచ్‌లోకి జంతువులు ప్రవేశించి అపరిశుభ్రం కానివ్వకుండా ఫెన్సింగ్ ఏర్పాటు చేసి మూడు ప్రాంతాల్లో గేట్లు ఏర్పాటు చేస్తామని అన్నారు. ప్రైవేటు సెక్యూరిటీతో బీచ్‌లో 24 గంటలు పర్యవేక్షించే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పార్కింగ్‌నకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తామని అన్నారు. ఏడాదిలో నాలుగు సార్లు బీచ్ ఫెస్టివల్, యూత్ ఫెస్ట్ వంటి కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. 15మంది గజ ఈతగాళ్ళను ఏర్పాటు చేసి స్నానాల సమయంలో ప్రమాదాలకు గురి కాకుండా పర్యవేక్షిస్తామని అన్నారు. బాపట్ల – సూర్యలంక రహదారిలో నగరవనాన్ని అభివృద్ధి చేసి పర్యాటకులు ఆహ్లాదకర వాతావరణంలో గడిపే విధంగా ఏర్పాట్లు జరుగుతున్నాయని అన్నారు. గత ప్రభుత్వంలో చేపట్టిన ఫిష్ ఆంధ్ర లక్ష్యం నెరవేరలేదని అన్నారు. సూర్యలంక బీచ్‌లో ప్రస్తుతం ఉన్న షాపులను పూర్తిగా తొలగించి ఒకే చోట వాటిని నిర్మించి ప్రస్తుతం ఉన్న వాళ్ళకే అద్దెప్రాతి పదికన ఇవ్వనున్నట్లు తెలిపారు. బీచ్‌ను సుందరంగా తీర్చిదిద్దే క్రమంలో ఈ షాపులను అక్కడ నుంచి తొలగించాల్సి వస్తుందని అన్నారు. బీచ్ అభివృద్ధికి రూ.3కోట్లు ఖర్చవుతుందని అన్నారు. అందుకు అవసరమైన నిధులు సమకూర్చనున్నట్లు తెలిపారు.

సీఎం సహాయనిధి అందజేస్తున్న నరేంద్రవర్మరాజు

అనారోగ్య బాధ్యతలకు అండగా సీఎం సహాయనిధి

అనారోగ్యంతో బాధపడుతూ కార్పొరేట్ స్థాయి వైద్యం పొందలేని పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తుందని నరేంద్ర వర్మ అన్నారు. బాపట్ల, కర్లపాలెం, పిట్లలవానిపాలెం మండలాలకు చెందిన 19 మంది బాధితులకు సీఎం సహాయనిధి చెక్కులు అందజేశారు.

కంప్యూటర్లు బహూకరిస్తున్న పూర్వ విద్యార్థులు

కంప్యూటర్ల బహూకరణ

ప్రజాశక్తి - యద్దనపూడి

మండలంలోని అనంతవరం జెడ్‌పి ఉన్నత పాఠశాలకు పాఠశాల పూర్వ విద్యార్థి, కెనరా బ్యాంక్ చెన్నై సర్కిల్ ఆఫీస్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ పెడవల్లి శ్రీనివాస్ రూ.1.50లక్షలు విలువైన కంప్యూటర్లు, అనుబంధ వస్తువులు శనివారం బహూకరించారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం రాఘవరెడ్డి మాట్లాడుతూ పాఠశాల పూర్వ విద్యార్థులు పాఠశాలకు తమ వంతు సహకారం అందించడం అభినందనీయం అన్నారు. ఈ సహకారాన్ని విద్యార్థులు ఉపయోగించుకొని ఉన్నతంగా ఎదగాలని అన్నారు. పాఠశాల సిబ్బంది, పూర్వ విద్యార్థుల సంఘం సభ్యులు దాతను సత్కరించారు. కార్యక్రమంలో సర్పంచ్ మస్తాన్ బి, పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు టి శ్రీనివాసరావు, షేక్ శ్రీనివాసబాబు, హెచ్ శ్రీను, కె రమణ, నరేంద్ర, రమేష్, రావి శ్రీను పాల్గొన్నారు.

నూతనంగా ఎన్నికైన యుటిఎఫ్ మండల కార్యవర్గం

యుటిఎఫ్ నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి - రేపల్లె

పోరాట మార్గంగానే సమస్యలు పరిష్కరిస్తూ నిరంతరం ఉపాధ్యాయులను చైతన్యం చేసే సంఘం యుటిఎఫ్ అని యుటిఫ్ జిల్లా కార్యదర్శి, ఎన్నికల పరిశీలకులు ఎంవిబి సుబ్రహ్మణ్యం, ఎన్నికల అధికారి బి వినోద్ కుమార్ అన్నారు. యుటిఎఫ్ మండల నూతన కార్యవర్గం ఎన్నిక పట్టణంలోని యుటిఎఫ్ ప్రాంతీయ కార్యాలయంలో శనివారం నిర్వహించారు. అధ్యక్షులు జి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి వివి సుబ్బారావు, ఆర్థిక కార్యదర్శి కె పున్నారావు, గౌరవ అధ్యక్షులు వి రాధాకృష్ణమూర్తి, ఉపాధ్యక్షులు ఎం నవీన్ కుమార్, మహిళా ఉపాధ్యక్షులు టి ఉదయభాను ఎన్నికయ్యారు. నూతన కమిటీ సభ్యులచే ఎన్నికల పరిశీలకుడు బి వినోద్ కుమార్ ప్రమాణ స్వీకారం చేయించారు. మండలంలో ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం పట్ల తమవంతు బాధ్యతగా పనిచేస్తామని నూతన కమిటీ ప్రతినిధులు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చిన్నారి దీపికను అభినందిస్తున్న మంత్రి సత్యప్రసాద్

చిన్నారికి మంత్రి అభినందన

ప్రజాశక్తి - రేపల్లె

మండలంలోని పేటేరు గ్రామానికి చెందిన బొల్లిశెట్టి గగన దీపికకు 'ఇగ్నైస్ చార్మ్ వరల్డ్ రికార్డ్ యంగెస్ట్ చైల్డ్ లాంగెస్ట్ హెయిర్ అవార్డ్ వచ్చినందుకు మంత్రి అనగాని సత్యప్రసాద్ అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో దీపిక తల్లిదండ్రులు, టిడిపి నాయకులు మురళీధరరావు, ధర్మతేజ, రవిశంకర్, అజయ్ పాల్గొన్నారు.

ఎంఎల్‌ఎ కొండయ్యకు వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

ఆర్థో డాక్టర్‌ను నియమించాలి

ప్రజాశక్తి - చీరాల

ప్రభుత్వ ఏరియా వైద్యశాల్లో ఎముకల వైద్యున్ని నియమించాలని శాసన సభ్యులు మద్దులూరి మాలకొండయ్యను తన క్యాంపు కార్యాలయంలో కలిసి నవ్యాంధ్ర వికలాంగుల హక్కుల సేవాసమితి రాష్ట్ర అధ్యక్షులు షేక్ కాలేషా శనివారం వినతి పత్రం అందజేశారు. వైద్యశాలలో ఏడాదిగా ఎముకలు, కీళ్ల వైద్యుడు లేకపోవడంతో దివ్యాంగులతో పాటు సాధారణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఉన్నతాధికారులకు తెలియజేసినప్పటికీ వైద్యుణ్ణి నియమించాలని ఆదేశాలు ఇచ్చిన డిసిహెచ్ ఎస్ శేషుబాబు, ఏరియా వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ సుభాషిని నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ప్రజలను, దివ్యాంగులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు. శాసన సభ్యులు వెంటనే ఉన్నతాధికారులతో మాట్లాడి వైద్యుడిని నియమించే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో దివ్యాంగ నాయకులు గురవయ్య, జి దుర్గారావు, సురేష్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డీఎస్పీ రాయపాటి శ్రీనివాసరావు

బెల్టుషాపులు ఉంటే

వైన్‌షాపు యజమానులపై కేసు..

ఒంగోలు డీఎస్పీ రాయపాటి శ్రీనివాసరావు

ప్రజాశక్తి-ఒంగోలు క్రైం

బెల్టు షాపులు ఎక్కడైనా ఉంటే దానికి సంబంధిత వైన్ షాపు ఓనర్లపై ఇక నుంచి కేసులు బుక్ చేస్తామని ఒంగోలు డీఎస్పీ రాయపాటి శ్రీనివాసరావు హెచ్చరించారు. ఒంగోలు రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ యన్. శ్రీకాంత్ బాబు ఆధ్వర్యంలో రూరల్ సర్కిల్ పరిధిలోని సంతనూతలపాడు, మద్దిపాడు, నాగులుప్పలపాడు మండలాల్లోని వైన్ షాప్ ఓనర్స్‌తో రూరల్ సర్కిల్ ఆఫీస్ ఆవరణలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ బెల్ట్ షాపులు, ఎమ్మార్పీ రేట్లకు మించి మద్యం అమ్మకం, టైమింగ్స్, ఓపెన్ డ్రింకింగ్ తదితర అంశాలపై మాట్లాడారు. వైన్‌షాప్ నిర్వాహకులు నిబంధనలు ఖచ్చితంగా పాటించాలన్నారు. ప్రతి వైన్‌షాపునకు కూడా సిసి కెమెరాలు పెట్టుకోవాలని సూచించారు. సమావేశంలో ఎక్సైజ్ సీఐలు లీలా, సుకన్య, సబ్ ఇన్స్పెక్టర్లు శ్రీకాంత్, అజయ్, ఏఎస్‌ఐలు వెంకటలక్ష్మి, రమేష్, వైన్‌షాపు నిర్వాహకులు పాల్గొన్నారు.

మార్పులకు అనుగుణంగా కళాశాలను తీర్చిదిద్దుతాం..

శ్రీ గౌతమి కళాశాల చైర్మన్ 'గుండారెడ్డి'

ప్రజాశక్తి-మార్కాపురం

విద్యా వ్యవస్థలు వస్తున్న మార్పులకు అనుగుణంగా కళాశాలను తీర్చిదిద్దుతామని మార్కాపురంలోని శ్రీ గౌతమి జూనియర్ కళా శాల చైర్మన్ కనమర్ల గుండారెడ్డి పేర్కొన్నారు. శనివారం స్థానిక శ్రీ గౌతమి జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ ఎస్‌వి సత్యనారాయణ అధ్యక్షతన డైరెక్టర్ కనమర్ల శ్రీరామిరెడ్డి సారథ్యంలో జరిగిన కల్చరల్ ఫేట్ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా గుండారెడ్డి మాట్లాడారు. తమ కళాశాలలో చదువుకునే విద్యార్థి ఉన్నతంగా రాణించాలనే లక్ష్యంతో శ్రీ గౌతమి విద్యా సంస్థలను నెలకొల్పినట్లు చెప్పారు. విద్యార్థుల బంగారు భవిష్యత్ కోసం రాజీలేని విద్యా బోధన చేపడుతున్నట్లు చెప్పారు. విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించినట్లు చెప్పారు. విద్యార్థులు కూడా చదువులో పోటీ పడాలన్నారు. ఇక్కడ చదివిన వారు సమాజంలో మంచి నడవడికతో జీవనం సాగించాలన్నారు. క్రమ శిక్షణ ఆ విధంగా ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన పోటీల్లో పలువురు విజేతలుగా నిలిచారు. విజేతలకు బహుమతుల పంపిణీ జరిగింది. కార్యక్రమంలో శ్రీ గౌతమి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ కె.సుబ్బారెడ్డి, శ్రీ గౌతమి హైస్కూల్ ప్రిన్సిపల్ భూషణం, స్కూల్ అసిస్టెంట్ ప్రభాకరరెడ్డి, జడ్‌పి బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం.చంద్రశేఖరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బహుమతులు అందజేస్తున్న దృశ్యం

'గ్రాండ్ క్రిస్మస్' వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

పెద్దదోర్నాలలోని జీసస్ హీలింగ్ టెంపుల్‌లో గ్రాండ్ క్రిస్మస్ వాల్‌పోస్టర్‌ను పాస్టర్స్ యూనియన్ కమిటీ నాయకులు శనివారం ఆవిష్కరించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ డిసెంబర్ 5న సాయంత్రం 6 గంటలకు ఆర్‌సియం చర్చ్ గ్రౌండ్ నందు దోర్నాల మండల క్రిష్టియన్ ఇవాంజిలిస్ట్స్ పాస్టర్స్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో గ్రాండ్ క్రిస్మస్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య వర్తమానికులుగా గుడివాడ పట్టణం నుంచి ది వార్ ఆఫ్ కర్మేల్ మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు, దైవజనులు కిరణ్ పాల్ హాజరవుతారన్నారు. కార్యక్రమంలో పాస్టర్స్ యూనియన్ ప్రెసిడెంట్ పూర్ణకంటి జేమ్స్, పాస్టర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు యలకపాటి ఇశ్రాయేలు, ఉపాధ్యక్షులు బుట్టి పాల్ స్పర్జన్, సెక్రటరీ సింగా ఏసన్న, ట్రెజరర్ యలకపాటి ప్రేమన్న, జాయింట్ సెక్రటరీ యలకపాటి రంజిత్ రాజు పాల్గొన్నారు.

శ్మశానవాటికకు స్థలం మంజూరు చేయాలని వినతి

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

ముస్లిం శ్మాశాన వాటికకు స్థలం మంజూరు చేయాలని ముస్లిం యూత్ సొసైటీ అధ్యక్షుడు షేక్ ఇస్మాయిల్ కోరారు. శనివారం ఆయన జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియాను మర్యాద పూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో సొసైటి సభ్యులు షేక్ సత్తార్,షేక్ షరీఫ్, షేక్ చోటు, షేక్ ఖాసీం, షేక్ షరీఫ్, షేక్ కరీముల్లా తదితరులు పాల్గొన్నారు.

గిరిజన కోఆపరేటివ్ సొసైటీ తనిఖీ

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

పెద్దదోర్నాలలోని గిరిజన కో ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ కార్యాలయాన్ని ఐటిడిఏ పీవో కె వెంకట శివప్రసాద్ శనివారం తనిఖీ చేశారు. గిరిజన గోదామును సైతం తనిఖీ చేశారు. గోదాములను పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. సరుకులను ఎప్పటికప్పుడు పాఠశాలలకు తరలించాలన్నారు. సరుకులను స్టాక్ పెట్టుకోవద్దని ఆదేశించారు. స్టార్ రిజిస్టర్లను పరిశీలించి తగు సూచనలు చేశారు. సిబ్బంది అవకతవకలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

లైంగిక వేధింపుల

చట్టం అమలుకు చర్యలు

వర్క్ షాపులో కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యా లయాల్లో 'పని ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేధింపుల (నివారణ, నిషేధం, పరిష్కార) చట్టం పటిష్టంగా అమలు జరిగేలా అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా పేర్కొన్నారు. ఒంగోలు కలెక్టరేట్‌లోని గ్రీవెన్స్ హాల్లో "పని ప్రదేశంలో మహిళలపై లైంగిక వేధింపుల (నివారణ, నిషేధం, పరిష్కారం) చట్టం-2013" కు సంబంధించి మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వర్క్‌షాప్ లో కలెక్టర్, సీనియర్ సివిల్ జడ్జి జి.దీనా పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ చట్టంలో రాష్ట్రంలో ఇప్పటివరకు 41 కేసులు మాత్రమే నమోదయ్యాయన్నారు. ఈ చట్టంపై అవగాహన లేకపోవడం, అవగాహన ఉండి కూడా ధైర్యంగా వచ్చి ఫిర్యాదు చేయకపోవడం వంటి కారణాలతో రాష్ట్ర వ్యాప్తంగా తక్కువ కేసులు నమోదు అయి ఉండవచ్చన్నారు. ఇంటి నిర్వహణతో పాటు ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తిస్తున్న మహిళ మంచి వాతావరణంలో సురక్షితంగా ఉద్యోగ విధులు నిర్వహించేలా ఈ చట్టం తోడ్పాటు కల్పిస్తుందన్నారు. ఏదైనా పనిప్రదేశంలో మహిళ లైంగిక వేధింపులకు గురైతే.. ఆ మహిళా ఉద్యోగికి అండగా నిలవాల్సిన బాధ్యత ఇతర మహిళా ఉద్యోగులపై ఉందన్నారు. ఈ చట్టాన్ని అనుసరించి మహిళలు పనిచేసే ప్రతి చోటా అంతర్గత కమిటీలు ఏర్పాటు చేసి ఉండాలని, చేయనివారు తక్షణమే ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సీనియర్ సివిల్ జడ్జి జి.దీనా మాట్లాడుతూ మహిళలకు రాజ్యాంగపరంగా ఇచ్చిన హక్కులను పరిరక్షించడం, పనిచేస్తున్న ప్రదేశాల్లో ఉద్యోగ భద్రతా కల్పించడం, ఉద్యోగ విధులు నిర్వర్తించడానికి సంతోషకరమైన, సురక్షితమైన వాతావరణం కల్పించడం ఈ చట్టం ముఖ్య ఉద్దేశమన్నారు. ప్రభుత్వ, స్వచ్ఛంద, క్రీడా, సహకార, విద్య వంటి సంస్థలతో పాటు నర్సింగ్ హెూమ్‌లు, పరిశ్రమలు, ఆసుపత్రులు, కార్పొరేషన్లు, స్వయం ఉపాధులు, బ్యాంకులు, మరే ఇతర పనిచేసే చోటనైనా మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన వారందరిపై ఈ చట్టం వర్తిస్తుందన్నారు. విశాఖ తీర్పు తర్వాత పని ప్రదేశాల్లో లైంగిక వేధింపులను పరిష్కరించడానికి ప్రత్యేకంగా ఒక సమగ్ర చట్టాన్ని రూపొందించి ఆమోదించే ప్రయత్నాలు జరిగాయన్నారు. అందులో బాగంగా 2013 డిసెంబర్ 9న పిఒఎస్‌హెచ్ చట్టంగా అమల్లోకి వచ్చిందని ఆమె వివరించారు. ఈ చట్టం పటిష్టంగా అమలుకు అంతర్గత కమి టీల ఏర్పాటు ముఖ్యమన్నాని, ప్రతి మహిళా పూర్తిగా అవగాహన కలిగి ఉండాలన్నారు. ఐసిడిఎస్ పీడీ కె.మాధురి మాట్లాడుతూ మహిళలు, పిల్లల భద్రతకు, సంరక్షణకు ప్రభుత్వాలు అనేక చట్టాలు తీసుకొచ్చిం దన్నారు. పనిచేస్తున్న ప్రదేశాల్లో లైంగిక వేధింపుల నిరోధకానికి తీసుకొచ్చిన చట్టం ఆవశ్యకతను, చట్టం అమలు గురించి వివరిం చారు. ఈ సందర్భంగా లైంగిక వేధింపుల నిరోధక (పిఒఎస్‌హెచ్) చట్టం ఏర్పాటు, నిబంధనలు, అమలు వంటి పూర్తి వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పొదిలి సిడిపిఓ సుధామాధురి వివరించారు.

లైంగిక వేధింపుల నిరోధక (పిఒఎస్‌హెచ్) చట్టం అమలులో బాగంగా ఆంధ్రప్రదేశ్ జాయింట్ యాక్షన్ కమిటీ అమరావతి జిల్లా మహిళా విభాగం ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన షీ బాక్స్ (ఫిర్యాదుల బాక్స్)ను కలెక్టర్ ప్రారంభించారు. ఈ వర్క్ షాప్‌లో డిఆర్‌డిఏ పీడీ టి.వసుంధర, జిల్లా వికలాంగుల శాఖ ఏడీ అర్చన, వివిధ శాఖల్లో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

షీబాక్స్‌ను ప్రారంభిస్తున్న కలెక్టర్ తమీమ్‌అన్సారియా

తనిఖీ చేస్తున్న ఆదిలక్ష్మి

గ్రంథాలయం తనిఖీ

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

పెద్దదోర్నాలలోని శాఖా గ్రంథాలయాన్ని శనివారం జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కాసు ఆదిలక్ష్మి శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. 2023-24 సంవత్సరం వార్షిక తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు. గ్రంథాలయం పని తీరు, అందుబాటులో ఉన్న పుస్తకాలు, సౌకర్యాలపై పాఠకులతో ఆరా తీశారు. పాఠకులకు అవసరమైన పుస్తకాలను రీడర్స్ ఆన్ డిమాండ్ రిజిస్టర్‌లో నమోదు చేయాలని చెప్పారు. సాధ్యమైనంత మేర పుస్తకాలను త్వరలో తెప్పించి అందుబాటులో ఉంచుతామని పేర్కొన్నారు. గ్రంథాలయ సెస్సు వసూలుకు కషి చేయాలని గ్రంధపాలకుడు డివి సుబ్బారెడ్డికి సూచించారు. గ్రంథాలయంలో పాఠకుల సభ్యత్వాన్ని పెంచేందుకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో గ్రంధపాలకుడు డివి సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

నిత్యావసరాలు పంపిణీ

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

పట్టణంలోని మాచర్ల రోడ్డులో గల సన్‌జో సేవాలయంలో ఆశ్రయం పొందుతున్న మానసిక వికలాంగులకు శనివారం యర్రగొండపాలెం రెడ్డి సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో కార్తీక వన మహోత్సవం సంధర్భంగా బియ్యం, నిత్యావసర వస్తువులు, మందులు, దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో రెడ్డి సంక్షేమ సేవా సంఘం అధ్యక్షుడు బిజ్జం రమణారెడ్డి, ప్రధాన కార్యదర్శి గోపు వెంకటేశ్వరరెడ్డి, కోశాధికారి కొల్లి సత్యనారాయణరెడ్డి, గౌరవాధ్యక్షులు ఒంగోలు మూర్తిరెడ్డి, నర్రెడ్డి వెంకటరెడ్డి పాల్గొన్నారు.

పరిమితికి మించి ఎక్కిస్తే చర్యలు

ఆటోడ్రైవర్లకు సిఐ ప్రభాకరరావు కౌన్సిలింగ్

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకుంటే చర్యలు తీసుకుంటామని యర్రగొండపాలెం సిఐ సిహెచ్.ప్రభాకరరావు హెచ్చరించారు. శనివారం పుల్లలచెరువు రోడ్డులోని రంగన్నపాలెం సమీపంలో ఎక్కువమంది ప్రయాణికులను ఎక్కించుకొని వస్తున్న ఆటోను నిలిపారు. డ్రైవర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏదైనా ప్రమాదానికి గురై జరగరానిది జరిగితే బాధ్యులెవరని ప్రశ్నించారు. డ్రైవర్ పక్కన ఇరువైపులా ప్రయాణికులను కూర్చోబెట్టుకోవద్దని చెప్పారు. ఆటోడ్రైవర్లు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్, ఆటోకు ధ్రువీకరణ పత్రాలు కలిగి ఉండాలని సూచించారు. ఆటో నడిపే సమయంలో యూనిఫాం ధరించాలన్నారు. ప్రయాణికులు తమ విలువైన వస్తువులను మరిచిపోతే సమీప పోలీస్‌స్టేషన్లలో అప్పగించి నిజాయితీ చాటుకోవాలన్నారు. ఆయన వెంట పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

కౌన్సిలింగ్ ఇస్తున్న సిఐ ప్రభాకరరావు

సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన

యర్రగొండపాలెం పట్టణంలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం, ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాలలో యర్రగొండపాలెం సిఐ సిహెచ్ ప్రభాకరరావు ఆధ్వర్యంలో శనివారం సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ అవగాహన సదస్సులో భాగంగా సిఐ సిహెచ్ ప్రభాకరరావు మాట్లాడుతూ ప్రస్తుతం జరుగుతున్న వివిధ రకాల సైబర్ నేరాలు వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. కార్యక్రమంలో ఎస్సై పి చౌడయ్య, ఎంఈవో పి ఆంజనేయులు, కేజీబీవీ ప్రిన్సిపాల్ ఎస్ తిరుమలాదేవి, ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి శ్రీధర్ నాయుడు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి ప్రదీప్, అధ్యాపకులు పాల్గొన్నారు.

గిరిజన గూడేల్లో గ్రామ సభలు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

మండలంలోని దట్టమైన నల్లమల అటవీ ప్రాంతంలో గల అల్లిపాలెం, దద్దనాల, హనుమంతునిగూడెం, వెంకటాద్రిపాలెం గిరిజన గూడేల్లో శనివారం ఏటిడబ్ల్యూవో ఎన్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ధర్తీ అబా జన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా గ్రామసభలు నిర్వహించారు. కార్యక్రమంలో గంజివారిపల్లి సర్పంచ్ దుగ్గెంపూడి సుబ్బారెడ్డి, ఐటిడిఏ స్పెషల్ ఆఫీసర్ నాగేశ్వరరావు, ఫారెస్టు సెక్షన్ ఆఫీసర్ ఫకృద్దీన్ పాల్గొన్నారు.

పెద్దదోర్నాల : మండలంలోని నల్లగుంట్ల, చిలకచెర్ల చెంచు గూడేల్లో ఉప సర్పంచ్ పుత్తలూరి చిన్న మల్లయ్య అధ్యక్షతన జిల్లా గిరిజన సంక్షేమాధికారి జగన్నాథరావు ఆదేశాలతో ఐటిడిఏ టెక్నికల్ అసిస్టెంట్ షేక్ లాల అహ్మద్ ఆధ్వర్యంలో గిరిజన గూడేల్లో సౌకర్యాల కల్పనకు శనివారం గ్రామ సభలు నిర్వహించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రంగయ్య, ప్రధానోపాధ్యాయులు యు కనకయ్య, సుధాకర్, రవీంద్ర, వెలుగు సిసి మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ అవార్డు అందజేత

ప్రజాశక్తి - వేటపాలెం

అవార్డు అందుకుంటున్న ప్రిన్సిపల్ కె జగదీష్‌బాబు

సెయింట్ ఆన్స్ ఇంజినీరింగ్ కాలేజీ బెస్ట్ స్పోకెన్ టుటోరియల్ ఇనిస్టిట్యూట్ అవార్డు పొందినట్లు కళాశాల సెక్రటరి వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ ఎస్ లక్ష్మణరావు తెలిపారు. బొంబాయి ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ప్రకటించిన నేషనల్ జియో స్పేటల్ అవార్డులో బెస్ట్ స్పోకెన్ టుటోరియల్ ఇనిస్టిట్యూట్ అవార్డు పొందినట్లు ప్రిన్సిపాల్ కె జగదీష్ బాబు తెలిపారు. జాతీయ స్థాయిలో ప్రతిష్టాత్మక అవార్డు పొందడం కళాశాలకే గర్వకారణమని తెలిపారు. బొంబాయి ఇనిస్టిట్యూట్‌లో జరిగిన కార్యక్రమంలో అవార్డును కళాశాల తరపున కె జగదీష్ బాబు అందుకొన్నారు. ఆన్లైన్లో విద్యార్థులకు వివిధ సాఫ్ట్వేర్ల పాఠ్యాంశాలపై వీడియో పాఠాలను బోధించి, వాటిపై జరిగిన పరీక్షల్లో కళాశాలలోని అత్యధిక విద్యార్థులు పాల్గొని ఉత్తీర్ణత సాధించిన సందర్భంగా అవార్డు సాధించినట్లు తెలిపారు. అవార్డు పొందిన సందర్భంగా కళాశాల యాజమాన్యంకు డైరెక్టర్ సి సుబ్బారావు, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది అభినందనలు తెలిపారు.

మాట్లాడుతున్న ఇమ్యునైజేషన్ అధికారి టి వెంకటేశ్వర్లు

పిహెచ్‌సిలో వైద్య పరీక్షల పరిశీలన

ప్రజాశక్తి - అద్దంకి

పట్టణంలోని గాజులపాలెం అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌ను జిల్లా ఇమ్యునైజన్ అధికారి టి వెంకటేశ్వర్లు శనివారం సందర్శించారు. ప్రస్తుతం జరుగుతున్న సిడి అండ్ ఎన్సీడీ క్యాన్సర్ స్క్రీనింగ్ సర్వే ఆర్‌బిఎస్‌కె ప్రోగ్రాంలో భాగమైన స్కూల్ హెల్త్ చిల్డ్రన్ ప్రోగ్రాం అంగన్‌వాడి సెంటర్లలో జరుగుతున్న లేబరేటరీ, ఇతర సేవలను పర్యవేక్షించారు. వైద్య సిబ్బందికి సూచనలు చేశారు. కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ గొట్టిపాటి జయసింహ, సిహెచ్‌ఓ డి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ఎఇగా అనిల్ కుమార్

ప్రజాశక్తి - పంగులూరు

విద్యుత్ ఎఇ అనిల్ కుమార్

విద్యుత్ ఎఇగా గోరంట్ల అనిల్ కుమార్ శనివారం బాధ్యతలు చేపట్టారు. ఆయన ఇప్పటి వరకు విజయవాడలోని ఓఅండ్ఎంలో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుగా పనిచేశారు. బదిలీపై పంగులూరు బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఇక్కడ ఇన్చార్జి ఎఇగా ఆంజనేయులు పనిచేశారు.

వ్యక్తిగత మరుగుదొడ్లు మంజూరు

ప్రజాశక్తి - చెరుకుపల్లి

వ్యక్తిగత మరుగుదొడ్లు మంజూరైనట్లు ఎంపిడిఒ షేక్ మహబూబ్ సుభాని తెలిపారు. గ్రామాల్లో అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి మరుగుదొడ్లు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. ఒక మరుగు దొడ్డికి రూ.15వేల చొప్పున నిధులు చెల్లించనున్నట్లు తెలిపారు. అర్హత కలిగిన వారు తమ గ్రామ సచివాలయాల్లో ఇంజనీరింగ్ అసిస్టెంట్‌కు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తు ఫారం తోపాటు ఆధార్, రేషన్ కార్డు, బ్యాంకు పాస్ బుక్ జిరాక్స్ కాపీలను జత చేసి, పాస్ పోర్టు సైజు ఫోటో అందజేయాలని తెలిపారు. ఇంజనీరింగ్ అసిస్టెంట్‌కు, పంచాయతీ కార్యదర్శికి అందజేయాలని తెలిపారు.

చెక్కులు అందజేస్తున్న మంత్రి అనగానీ సత్యప్రసాద్

సిఎం సహాయనిధి చెక్కు అందజేస్తున్న ఆనందబాబు

బాధితులకు అండగా సీఎం సహాయనిధి

ప్రజాశక్తి - రేపల్లె

అనారోగ్యంతో బాధపడుతూ కార్పొరేట్ స్థాయిలో వైద్యం పొందలేని పేదలకు ముఖ్యమంత్రి సహాయనిది అండగా నిలుస్తుందని మంత్రి అనగానీ సత్యప్రసాద్ అన్నారు. రూ.38,71,375 సీఎం సహాయనిది చెక్కులను బాధితులకు ఆయన శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ వైద్యశాలలో కూడా కార్పొరేట్ స్థాయి వైద్యం అందిస్తుందని, మెరుగైన వైద్యం నిమిత్తం వివిధ ప్రైవేట్ వైద్యశాలలో చికిత్స పొందిన బాధితులకు వారు చెల్లించిన నగదు రసీదులను ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకుంటే విచారించిన అనంతరం క్షతగాత్రులకు ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. ప్రతి ఒక్కరి ఆరోగ్యాన్ని పరిరక్షించడంతోపాటు మెరుగైన సమాజాన్ని అందించాలనే ఆలోచన విధానంతో సిఎం చంద్రబాబు నాయుడు పనిచేస్తున్నారని అన్నారు. ఆయన సేవలు రాష్ట్రానికి ఎంతో ఉపయోగపడుతున్నాయని అన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి అందించిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు, మంత్రి అనగాని సత్యప్రసాద్‌కు బాధితులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో అనగాని శివప్రసాద్ పాల్గొన్నారు.

వేమూరు : అమర్తలూరు మండలం బోడపాడు గ్రామానికి చెందిన దావులూరి భవాని, యలవర్రు గ్రామానికి చెందిన మల్లంపాటి వేంకటేశ్వరరావు అనారోగ్య సమస్యలతో ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స చేసుకున్నారు. చికిత్సకైన బిల్లును సిఎం సహాయ నిధికి ఎంఎల్ఎ ఆనందబాబు సిఫార్సు చేశారు. సిఎం సహాయ నిధి నుంచి మంజూరైన నగదును చెక్కు రూపంలో దావులూరి భవానికి రూ.44,319, మల్లంపాటి వేంకటేశ్వరరావుకు రూ.30,290 శాసన సభ్యులు ఆనందబాబు శనివారం అందజేశారు.

సుచరిత కుటుంబానికి రూ.10 లక్షల సాయం

పరామర్శించిన మాజీ మంత్రి మేరుగ నాగార్జున

ప్రజాశక్తి - చీరాల

చెక్కు అందిస్తున్న మాజీ మంత్రి మేరుగ నాగార్జున, కరణం వెంకటేష్

మండలంలోని ఈపురుపాలెంలో జూన్ 21న కామాంధుల చేతిలో బలైన యువతి సుచరిత కుటుంబాన్ని మాజీ మంత్రి, వైసీపీ జిల్లా అధ్యక్షులు మేరుగ నాగార్జున, వైసిపి ఇన్చార్జ్ కరణం వెంకటేష్ బాబు శనివారం పరామర్శించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతు సూచరిత మృతి ఘటన అత్యంత బాధా కరం అన్నారు. ఇలాంటి ఘటనలకు పాల్పడిన వారిని చట్టం కఠినంగా శిక్షించాలని అన్నారు. మాజీ ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు బాధిత కుటుంబానికి రూ.10లక్షల ఆర్థిక సాయం అందించినట్లు తెలిపారు. కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని బాధిత కుటుంబానికి వైసీపీ అన్నివేళలా అండగా ఉంటుందని అన్నారు. అనంతరం వైసిపి ఇన్చార్జి కరణం వెంకటేష్ బాబు మాజీ సర్పంచి పాలపర్తి నాగేశ్వరరావు ఇంటికి వెళ్లి ఆ ప్రాంత నాయకులతో కొద్దిసేపు చర్చించారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ జంజనం శ్రీనివాసరావు చాంబర్లో వైసిపి కౌన్సిలర్లు, ముఖ్య నాయకులతో వివిధ అంశాలపై చర్చించారు.

ఎన్‌సీసీ శిక్షణతో ఉత్తమ క్రమశిక్షణ

మౌంట్ ఫోర్డ్ పాఠశాల ప్రిన్సిపల్ బ్రదర్ కిరణ్ కుమార్

ప్రజాశక్తి - రేపల్లె

సర్టిఫికేట్లు పొందిన ఎన్‌సిసి విద్యార్థులతో ప్రిన్సిపాల్ బ్రధర్ కిరణ్

జూనియర్ వింగ్ లేదా జూనియర్ క్యాడెట్ల విభాగంలో రెండేళ్ల ఎన్‌సీసీ కోర్సులో మౌంట్ ఫోర్డ్ పాఠశాల్లో ఉత్తీర్ణత సాధించిన క్యాడెట్లకు ఏ సర్టిఫికెట్‌లను ఎన్‌సీసీ 22ఎ ఆంధ్ర బెటాలియన్ నాయన్ శుభేదర్ జ్యోతి సింగ్ శనివారం అందజేశారు. ఈ సంద్భంగా ప్రిన్సిపల్ బ్రదర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ స్వచ్ఛంద ప్రాతిపదికన పాఠశాల, కళాశాలల విద్యార్థులకు సైన్యం, నావిక దళం, ఎయిర్ ఫోర్స్ ట్రై సర్వీసెస్‌లో శిక్షణ ఇవ్వడం కోసం ఏర్పడిన భారత సాయుధ దళాల యువ విభాగం నేషనల్ క్యాడేట్ కార్ప్స్ (ఎన్‌సీసీ) అన్నారు. దేశ సైన్యంలో సిబ్బంది కొరత భర్తీ చేసే లక్ష్యంతో భారత రక్షణ చట్టం ప్రకారం 1948లో ఎన్‌సీసీ ఏర్పాటైందని చెప్పారు. దేశంలోని యువతను క్రమశిక్షణ, దేశభక్తి కలిగిన పౌరులుగా తీర్చిదిద్దడంలో ఎన్‌సిసి ప్రముఖపాత్ర పోషిస్తుందని అన్నారు. శిక్షణ పొంది ఎన్‌సీసీ కోర్సుల్లో ఉత్తీర్ణులైన క్యాడెట్లకు కేంద్ర ప్రభుత్వం వివిధ ప్రయోజనాలు అందజేస్తోందని తెలిపారు. సీ సర్టిఫికెట్లు సాధించిన క్యాడెట్లకు ఆర్మీ, నేవీ, ఎయిర్‌ఫోర్స్‌లో రిజర్వేషన్లు ఉంటాయని తెలిపారు. ఎ, బి సర్టిఫికెట్లు పొందిన వారికి ప్రైవేటు, ప్రభుత్వ ఉద్యోగాల్లో ప్రత్యేక అవకాశాలు ఉంటాయని తెలిపారు. విద్యార్థి దశనుండే సమాజం పట్ల బాధ్యత, సేవా దృక్పధం అలవడుతుందని చెప్పారు. సామాజిక స్పృహ కలిగిన పౌరులుగా ఎదిగేందుకు ఎన్‌సిసి శిక్షణ దోహదపడుతుందని అన్నారు. కార్యక్రమంలో 22ఎ ఆంధ్ర బెటాలియన్ హవల్దార్ విజయ్ పాల్ సింగ్, వైస్ ప్రిన్సిపల్ బ్రదర్ ప్రదీప్ రెడ్డి, ఎన్‌సీసీ ఉపాధ్యాయులు బాబావాలి ఖాన్, హరికృష్ణ పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేస్తున్న మల్లికార్జునరావు

మృతుని కుటుంబానికి సాయం

ప్రజాశక్తి - భట్టిప్రోలు

భట్టిప్రోలు గ్రామ పద్మశాలి సంఘీయుడు గొట్టుముక్కల సాంబశివరావు అకాల మరణానికి చింతిస్తూ వారి కుటుంబానికి చేదోడుగా ఆర్థిక సహాయాన్ని బిసి సెల్ నియోజకవర్గ అధ్యక్షులు, అద్దేపల్లి, భట్టిప్రోలు పద్మశాలి సంఘ అధ్యక్షులు బట్టు మల్లిఖార్జునరావు రూ.5వేలు ఆర్థిక సాయం అందించారు. చేనేత కార్మికుల స్థితిగతులను గుర్తించి చేయూత నందించేందుకు తన వంతు సహాయం అందజేస్తున్నట్లు తెలిపారు. ఆయన వెంట పద్మశాలి సంఘం సభ్యులు సత్యనారాయణ ఉన్నారు.

పిఎసి సభ్యులు ఆనందబాబుకు అభినందనలు

ప్రజాశక్తి - భట్టిప్రోలు

మాజీ మంత్రి, టిడిపి పొలిటి బ్యూరో సభ్యులు, ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సభ్యునిగా ఎన్నికైన సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియపర్చుకుంటూ తెలుగుదేశం ఎస్సీ సెల్ కార్యదర్శి కనపర్తి సుందరరావు, బీసీ సెల్ అధ్యక్షులు బట్టు మల్లికార్జునరావు, మాజీ మండల అధ్యక్షులు కరుణ శ్రీనివాసరావు, ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు జంగం శ్యామ్ సన్, కార్యదర్శి పోకూరి సురేంద్ర కుమార్, తెలుగు యువత కార్యదర్శి గొట్టుముక్కల లెనిన్, పట్టణ ఉపాధ్యక్షులు ఇబ్రహీం బేగ్ సంతోషం వ్యక్తం చేశారు.

విచారణ చేస్తున్న ఆర్‌డిఒ పి గ్లోరియ

ఆర్‌డిఒ విచారణ

ప్రజాశక్తి - యద్దనపూడి

మండలంలోని అనంతవరం గ్రామానికి చెందిన మండవ వెంకటరావు ప్రజా పిర్యాదుల వేదికలో చేసిన పిర్యాదుపై బాపట్ల ఆర్‌డిఒ పి గ్లోరియా శనివారం విచారణ చేశారు. కార్యక్రమంలో తహశీల్దారు కె రవి కుమార్, సీనియర్ అసిస్టెంట్ భాస్కరరావు, విఆర్‌ఒ శేషు, గ్రామ సర్వేయర్ శ్యామ్, విఆర్‌ఎ సుబ్బారావు పాల్గొన్నారు.

సామాజిక తనిఖీలో మాట్లాడుతున్న అధికారులు

ఉపాధి పనులపై సామాజిక తనిఖీ

ప్రజాశక్తి - యద్దనపూడి

మండలంలోని అన్ని గ్రామాల్లో ఉపాధి హామీ పథకం పనులపై 17వ విడత సామాజిక తనిఖీ నిర్వహించేందుకు బృంధం వచ్చిందని ఎన్‌ఆర్‌ఇజిఎస్ ఎపిఒ రమేష్ బాబు తెలిపారు. బృంధం సభ్యులు 2023 ఏప్రిల్ నుండి 2024 మార్చి 31 మధ్య జరిగిన పనులపై ఆడిట్ చేస్తారని తెలిపారు. గ్రామాల వారీగా జరిగిన పనులు, ఆయా పనుల్లో పాల్గొన్న ఉపాధి కూలీల వివరాలతో పాటు కూలీలకు చెల్లించిన వేతన వివరాలు పరిశీలిస్తారని తెలిపారు. గ్రామ స్థాయి పరిశీలన అనంతరం మండల స్థాయి సభ జరుగుతుందని తెలిపారు.

ధాన్యం కొనుగోలుపై ఆర్ఎస్కె సిబ్బందికి అవగాహన

మద్దతుధర కరపత్రాలు చూపుతున్న అధికారులు

ప్రజాశక్తి - కారంచేడు

ధాన్యం కొనుగోలుపై మండల స్థాయి సమావేశం స్వర్ణ రైతు సేవ కేంద్రం వద్ద శనివారం నిర్వహించారు. ఎఒ కె సుధీర్ బాబు, తహశీల్దారు జి అనిత రైతులతో మాట్లాడారు. రైతు సేవ కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు, నాణ్యత ప్రమాణాల ప్రకారం రైతు తన పంటను కనీస మద్దతు ధర కన్నా తక్కువకు అమ్ముకోవాల్సిన అవసరం లేదని చెప్పారు. ధాన్యం అమ్మిన రైతుల ఖాతాల్లో 48 గంటల్లోనే నగదు జమ చేసే విధానం అమల్లోకి తెచ్చినట్లు తెలిపారు. రైతులు ధాన్యాన్ని ఎప్పుడు ఎక్కడ అమ్ముకోవాలో రైతులే నిర్ణయించుకునేలా మొబైల్ ద్వారా కూపన్ సృష్టించుకునే సాంకేతికతను ప్రభుత్వం ప్రవేశపెట్టిందని చెప్పారు. దళారులు, మధ్యవర్తులు, మిల్లర్ల చేతిలో రైతులు నష్టపోకుండారైతు సేవా కేంద్రాలు కొనుగోలు కేంద్రాలుగా పని చేస్తాయని చెప్పారు. ఈ-పంట నమోదు చేసుకుని ఈ-కెవైసి పూర్తయిన రైతులు తమ ధాన్యాన్ని కొనుగోలు చేస్తారని తెలిపారు. రైతు సేవ కేంద్రం ద్వారా మాత్రమే అమ్మాలనే నిబంధన లేదని, కనీస మద్దతు ధర కన్నా ఎక్కువ ధర బయట లభిస్తే ప్రైవేటు వ్యాపారులకు, మిల్లర్లకు అమ్ముకునే పూర్తి స్వేచ్ఛ ఉందన్నారు. అయితే అమ్మకం వివరాలు రైతు సేవా కేంద్రంలో తెలపాలని చెప్పారు. ధాన్యం గ్రేడ్ ఎ రకం క్వింటాకు రూ.2320, సాధారణ రకం రూ.2300 ఉందని అన్నారు. కార్యక్రమంలో విఎఎ దుర్గారావు, శారద పాల్గొన్నారు.

మిల్లర్లకు సూచనలు చేస్తున్న కొల్లూరు ఎంపిడిఒ

కొల్లూరు : రైతులు సాగు చేసిన వరి విక్రయాలపై ఆర్ఎస్కె సిబ్బందికి, ప్రోక్యూర్ మెంట్ సిబ్బంది, రైస్ మిల్లుల యజమానులకు జేసీ ఆదేశాల మేరకు మీటింగ్ ఎఒ ఆర్ వెంకటేశ్వరావు సూచనలు చేశారు. ఈ సందర్భంగా తహశీల్దారు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తేమ శాతం గురించి రైతులు ఎటువంటి ఫిర్యాదులు చేసిన తమ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మిషన్ ద్వారా చెక్ చేసుకోవచ్చని తెలిపారు. రైతులు చేసిన ఫిర్యాదులు నిజమని తేలితే ఆ మిల్లు యజమాని లైసెన్స్ రద్దు చేస్తామని అన్నారు. మిల్లర్లు అందరూ రైతులకు సహకరించి ప్రొక్యూర్ మెంట్ సజావుగా జరిగేందుకు సహకరించాలని కోరారు. ఎడిఎ విజయ్ బాబు మాట్లాడుతూ ఆర్ఎస్కె సిబ్బంది ధాన్యం కొనుగోలు గురించి గ్రామాల్లో ప్రచారం చేయాలని అన్నారు.

రేపల్లె : ప్రభుత్వం నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా రైతుల వద్ద నుండి ధాన్యం కొనుగోలు చేస్తున్నట్లు తహశీల్దారు మోర్ల శ్రీనివాసరావు తెలిపారు. రైతు సేవా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు సీజన్ 2024- 25 కార్యక్రమం నిర్వహించారు. ఎఒ ఆర్ విజయ్ బాబు అధ్యక్షత వహించారు. ఈ పంట నమోదు చేసుకుని ఈ కేవైసీ చేయించుకున్న రైతులు తమ ధాన్యంను విక్రయించుకోవచ్చని తెలిపారు. క్వింటా ధాన్యం మద్దతు సాధారణ రకం రూ.2300, 75 కిలోల దాన్యం మద్దతు ధర రూ.1725, 40కిలోల బస్తా ధర రూ.920గా నిర్ణయించినట్లు తెలిపారు. గ్రేడ్ ఏ రకం క్వింటాల్ రూ.2320, 75కిలోల ధర రూ.1740, 40కిలోల బస్తా రూ.928గా ఉందని తెలిపారు. దళారులను నమ్మి మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం అమ్మి మద్దతు ధర పొందాలని అన్నారు.

చీరాల : రైతు సేవా కేంద్రాల ద్వారా ధాన్యం విక్రయించుకోవచ్చని, బయట మార్కెట్లో కనీస మద్దతు ధర కన్నా ఎక్కువగా ధర ఉంటే బహిరంగ మార్కెట్లో విక్రయించవచ్చని ఎఒ సుమతి చెప్పారు. స్థానిక తహశీల్దారు కార్యాలయంలో ధాన్యం కొనుగోలుపై రైస్ మిల్లర్లు, ధాన్యం కొనుగోలు సిబ్బంది, ఆర్ఎస్కె సిబ్బందికి అవగాహన కల్పించారు. తహశీల్దారు గోపి కృష్ణ మాట్లాడుతు అసైన్, సాల్వేషన్ భూముల్లో సాగు చేసిన రైతుల సమస్య జాయింట్ కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి న్యాయం చేస్తామని అన్నారు.

కరపత్రం ఆవిష్కరిస్తున్న రేపల్లె తహశీల్దారు శ్రీనివాసరావు

అవగాహన సదస్సులో చీరాల ఎఒ సుమతి

మాట్లాడుతున్న డీఈఒ పురుషోత్తం

ప్రతిభతో ఆర్థిక చేయూతకు మార్గం

ప్రజాశక్తి - బాపట్ల

ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థుల కోసం నిర్వహిస్తున్న నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ మోడల్ టెస్ట్ ఎన్ఎంఎంఎస్ పరీక్షలో అర్హత సాధించడం ద్వారా ఆర్థిక సహాయం పొందవచ్చని డిఇఒ ఎస్ పురుషోత్తం విద్యార్థులకు సూచించారు. నిజాంపట్నం, పిట్టలవానిపాలెం ఎస్టియు శాఖల సహకారంతో నిర్వహించిన జిల్లా స్థాయి మోడల్ టెస్ట్ను పిట్టలవానిపాలెం మండలం చందోలు నీలి బంగారయ్య జెడ్పి ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా 463 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారని అన్నారు. వీరిలో నిజాంపట్నం విద్యార్థి పీతా సాకేత్ 122 మార్కులతో ప్రథమ స్థానం, మన్నెం లక్ష్మీధర్ 119 మార్కులతో ద్వితీయ స్థానం, పేటేరు విద్యార్థి వై దినేష్ నాగసాయి 116 మార్కులతో తృతీయ స్థానం సాధించారు. అత్యధిక మార్కులు సాధించిన ఆరుగురు విద్యార్థులకు కన్సోలేషన్ బహుమతులు అందజేశారు. ఎంఈఓలు వెంకటేశ్వరరావు, శోభాచంద్, శేషు గోపాలం, హెచ్ఎం కనకవల్లి, ఎస్టియు నాయకులు బడుగు శ్రీనివాసరావు, గుడివాడ అమరనాథ్, చందా నరసింహారావు, చందు వెంకటేశ్వరరావు, నూర్ భాషా సుభాని, ప్రసాద్, వెంకట సుబ్బారావు పాల్గొన్నారు.

జయంతి వేడుకలు

ప్రజాశక్తి - భట్టిప్రోలు

సత్య సాయి బాబా 99వ పుట్టినరోజు వేడుకలు భజన మండలి కన్వీనర్ మానేపల్లి సుబ్బారావు ఆధ్వర్యంలో ఆయన ఇంటి వద్ద శనివారం నిర్వహించారు. మానేపల్లి సాయి గణేష్ కుమార్, తూనుగుంట్ల శ్రీధర్ పాల్గొన్నారు.

అరవ కాలనీవాసులకు ఇళ్లస్థలాలు ఏర్పాటు చేస్తాం

- విటల్ నగర్ అరవ కాలనీ పరిశీలించిన అధికారులు
- ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని భరోసా

ప్రజాశక్తి - చీరాల

పట్టణంలోని వైకుంఠపురం స్మశాన వాటిక వద్ద నివాసం ఉంటున్న అరవ కాలనీ కుటుంబాలకు ప్రభు త్వం ఇళ్ల స్థలాలు ఇచ్చి అన్ని విధాల ఆదుకుంటుం దని ఆర్డిఓ టి చంద్రశేఖర్ నాయుడు అన్నారు. కలెక్టర్ జె వెంకట మురళి ఆదేశాల మేరకు అరవ కాలనీని తహశీల్దారు గోపికృష్ణ, మున్సిపల్ కమిషనర్ అబ్దుల్ రషీద్తో కలసి శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు ఎదుర్కొంటున్న సమస్య లను అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. రాత్రి వేళలో గంజాయి తాగుతు స్మశానాల్లో కొందరు తిరుగుతు న్నారని, ప్రశ్నించినందుకు తమపై దాడి చేస్తున్నారని తెలిపారు. ఈ విషయంపై ఒకటవ పట్టణ సీఐ శ్రీనివాసులు స్పందించి రాత్రి వేళలో రక్షక వాహనం తిరుగుతుందని, ఇలాంటి సమస్య ఏదైనా వెంటనే సమాచారం అందించాలని కోరారు. ఆర్డిఓ చంద్రశేఖర్ నాయుడు స్మశాన స్థలాల్లో దుర్భరమైన జీవితాలు గడుపుతున్న వారిని చూసి చలించిపోయారు. దయనీయమైన స్థితిలో స్మశానాల్లో బిడ్డలతో జీవిస్తున్నామని, తమకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని అధికారులకు మొరపెట్టుకున్నారు. ఆర్డిఒ స్పందిస్తూ కలెక్టర్ ఆదేశాల మేరకు తాము ఇక్కడికి వచ్చామని, ఇండ్లు లేక స్మశానాల్లో జీవిస్తున్న వారికి ప్రభుత్వం నుండి ఇళ్ల స్థలాలు, ఇండ్లు మంజూరు చేస్తామని తెలిపారు. ప్రభుత్వం నుండి అందవలసిన అన్ని సంక్షేమ పథకాలు అందే విధంగా చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఏరియా కో ఆర్డినేటర్ వి భగవాన్ దాస్ పాల్గొన్నారు.

అరవకాలనీ వాసులతో మాట్లాడుతున్న ఆర్డిఓ చంద్రశేఖర్ నాయుడు

బీచ్లో ఎన్సిసి విద్యార్థుల శ్రమదానం

ప్రజాశక్తి - బాపట్ల

ఎన్సిసి దినోత్సవంలో భాగంగా వ్యవసాయ కళాశాల విద్యార్థినీ, విద్యార్థులు సూర్యలంక బీచ్లో స్వచ్ఛత కార్యక్రమం నిర్వహించినట్లు కళాశాల అసోసియేట్ డీన్ పి ప్రసూనా రాణి తెలిపారు. 40 మంది ఎన్సిసి విద్యార్థినీ, విద్యార్థులు బీచ్ పరిసర ప్రాంతాల్లో ప్లాస్టిక్, ఇతర వ్యర్థాలను తొలిగించి శుభ పరిచినట్లు తెలిపారు. కార్తీక మాసంలో సూర్యలంక బీచ్ దర్శించే వేలాది మంది పర్యాటకుల సౌకర్యార్థం పరిశుభ్రతా కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. చెత్త నిల్వ ఉన్న చోట వాతావరణం కలుషితమై యాత్రికులు అంటువ్యాధులకు గురయ్యే ప్రమాదముందని తెలిపారు. ముందు జాగ్రత్త చర్యగా ఈ స్వచ్ఛ భారత్ నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ఎన్సిసి అధికారి జి వినయ్ కుమార్, మెరైన్ ఎస్ఐ శ్రీనివాసరావు, గజ ఈతగాళ్ల, పోలీసులు పాల్గొన్నారు.

బీచ్లో చెత్త తొలగిస్తున్న ఎన్సిసి విద్యార్థులు

జోనల్ పోటీల్లో బహుమతులు సాధించిన విద్యార్థులు

జోనల్ పోటీల్లో విజేతలు

ప్రజాశక్తి - వేమూరు

స్థానిక డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల, కళాశాల విద్యార్థులు తిరుపతిలో జిల్లా కోడూరులో జరిగిన 6వ జోనల్ స్థాయి క్రీడల్లో పాల్గొని విజయం సాధించిన ఎం అజయ్ చెస్లో ప్రథమ స్థానం, టి యశ్వంత్, ఎం అజయ్ క్యారమ్స్లో ద్వితీయ స్థానం, లోహిత్ డిస్క్ త్రోలో తృతీయ స్థానం సాధించారు. వీరికి శిక్షణ ఇచ్చి ఈ విజయానికి కారకులైన కె రమేష్, పిడి డి వీరయ్యను, విద్యార్థులను కళాశాల హెచ్ఎం ఎం లక్ష్మీనారాయణ, వైస్ ప్రిన్సిపాల్ కె బాబురావు అభినందించారు.

బాపుడా చైర్మన్ సలగలను కలిసిన ఎంపిడిఒ

సలగలను కలిసిన ఎంపిడిఒ

ప్రజాశక్తి - బాపట్ల

బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్గా నియమితులైన సలగల రాజశేఖర్బాబును ఎంపిడిఒ బాబురావు, ఈఒపిఆర్ అండ్ ఆర్డి పులి శరత్ బాబు, ఈస్ట్ బాపట్ల పంచాయతీ కార్యదర్శి పల్నాటి శ్రీరాములు మర్యాద పూర్వకంగా కలిసి శనివారం శుభాకాంక్షలు తెలిపారు.

శిథిలావస్థలో ఉన్న ఎన్ఎస్పి సబ్ డివిజన్ కార్యాలయం

శిథిలావస్థలో ఎన్ఎస్పి కార్యాలయం

ప్రజాశక్తి - సంతమాగులూరు

స్థానిక ఎన్ఎస్పి సబ్ డివిజన్ కార్యాలయం పూర్తిగా శిథిలావస్థకు చేరుకుంది. 60ఏళ్ల క్రితం రేకుల కప్పుతో నిర్మించిన ఎన్ఎస్పి కార్యాలయం పైకప్పు సిమెంట్ రేకులు ధ్వంసమై వర్షం వస్తే కార్యాలయం లోని గదులన్నీ జలమయం అవుతున్నాయి. కార్యాలయంలోని దస్త్రాలు తడిచిపోయే పరిస్థితి నెలకొంది. ఎన్ఎస్పి నూతన కార్యాలయం నిర్మాణం గురించి అధికారులు ఎవరూ పట్టించుకోవడం లేదు. అద్దంకి బ్రాంచి కాలువ ద్వారా బాపట్ల జిల్లాకు మొదటిగా నీరు అందించే సంతమాగులూరు ఎన్ఎస్పి సబ్ డివిజన్ ఇది. సంతమాగులూరు, బల్లికురవ మండలాల పరిధిలో 35వేల ఎకరాల ఆయకట్టుకు సాగర్ జలాలు సరఫరా పర్యవేక్షణ అంతా ఇక్కడి నుండే జరుగుతుంది. ఇంతటి ప్రాధాన్యత కలిగిన సబ్ డివిజన్ కార్యాలయం కనీస మరమ్మతులకు నోచుకోవడం లేదు. గతంలో నూతన కార్యాలయ భవన నిర్మాణానికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిచినప్పటికీ అవి కార్యరూపం దాల్చ లేదు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం సాగునీటి సంఘాలకు ఎన్నికలు నిర్వహిస్తున్న క్రమంలో నైనా కార్యాలయ అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

అదానీ అక్రమాలపై

సిట్టింగ్ జడ్జితో విచారణ చేయించాలి

- తక్షణమే అరెస్టు చేయాలి
- సిపిఎం జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్
- ఒంగోలులో నిరసన

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

సెకి నుంచి రాష్ట్ర డిస్కమ్స్ పెద్దఎత్తున విద్యుత్ కొనుగోలు ఒప్పందం చేసుకునేందుకు అదానీ గ్రూప్ భారీ ముడుపులు చెల్లించిందని అమెరికా కోర్టులో వ్యాజ్యం నమోదు నేపథ్యంలో సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్ డిమాండ్ చేశారు. ఈ గ్రూపుతో విద్యుత్తో పాటు రాష్ట్ర ప్రభుత్వం చేసుకున్న అన్ని రకాల ఒప్పందాలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఒంగోలు సాగర హోటల్ సెంటర్లో సిపిఎం ఒంగోలు నగర కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి నగర కార్యదర్శి వర్గ సభ్యులు జి.రమేష్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సయ్యద్ హనీఫ్ మాట్లాడుతూ భారీ ఎత్తున అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్న అదానీని తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. సిపిఎం ఒంగోలు నగర కార్యదర్శి చీకటి శ్రీనివాసరావు మాట్లాడుతూ విశాఖ డేటా సెంటర్ ను రాష్ట్ర ప్రభుత్వమే నిర్వహించాలన్నారు. లంచాలు తీసుకున్న అవినీతిపరుల పేర్లు వివరాలను అమెరికా ప్రభుత్వం నుండి పొందడానికి కేంద్ర ప్రభుత్వం ద్వారా వెంటనే దౌత్య పరమైన చర్యలు చేపట్టాలన్నారు. అమెరికా న్యాయస్థానాలు ఇచ్చిన సమాచారం ఆధారంగా అదానీపై కేసు నమోదు చేయాలన్నారు. గౌతమ్ అదానీని, ఇతర నిందితులను అరెస్టు చేయాలన్నారు. అదానీ గ్రూపు అక్రమాలను వెలికి తీసేందుకు హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని కోరారు. సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జివి కొండారెడ్డి మాట్లాడుతూ అంతర్జాతీయ ఆర్థిక నేరస్థుడైన అదానీతో పాలకుల ఒప్పందాలు బహిర్గతం చేయాలన్నారు. అవినీతి వెనుక మోడీ అండదండలు ఉన్నాయన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అంకణాల ఆంజనేయులు, జిల్లా నాయకులు కె.రమాదేవి, వి.బాలకోటయ్య, నగర నాయకులు టి మహేష్, దారా వెంకటేశ్వర్లు, దామా శ్రీనివాసులు, విశ్వసేన్, రాజేశ్వరి, కొర్నెపాటి శ్రీనివాసరావు, జి.బాలకృష్ణ పాల్గొన్నారు.

సిఎం చంద్రబాబుతో దామచర్ల

సిఎం చంద్రబాబుతో ఎమ్మెల్యే దామచర్ల భేటీ

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ఒంగోలు నియోజకవర్గ సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాలపై రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు భేటీ అయ్యారు. ఈ మేరకు అసెంబ్లీ సమావేశాలు ముగిసిన అనంతరం అసెంబ్లీ ఆవరణలోని సిఎం ఛాంబర్లో ముఖ్యమంత్రి చంద్రబాబుతో ఆయన సమావేశమయ్యారు. ఒంగోలు నియోజకవర్గానికి సంబంధించిన సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు మంజూరుపై ప్రధానంగా చర్చించారు. అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు విడుదల చేయాలని సిఎంను ఎమ్మెల్యే దామచర్ల కోరారు.

గురుకుల పాఠశాలలో

మంత్రుల ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి-అద్దంకి

శింగరకొండలోని బాలికల గురుకుల పాఠశాలను సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డిబివి.స్వామి, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పారిశుధ్య ఏర్పాట్లు, పిల్లలకు వసతి మరియు భోజన సదుపాయాలను పరిశీలించారు. వసతి గృహంలో ఉన్న విద్యార్థినులతో ముఖాముఖి మాట్లాడారు. వసతిగృహంలో అమలు చేస్తున్న భోజన సదుపాయాలు, వసతి ఏర్పాట్లు సక్రమంగా అందుతున్నాయా లేదా విషయాలను అడిగి తెలుసుకుని విద్యార్థినులతో కలిసి భోజనం చేశారు. ఏ ఏ ప్రాంతాల నుంచి వచ్చారు, ఎంతమంది వసతి గృహంలో ఉంటున్నారు తదితర విషయాలను మంత్రులు వసతి గృహం అధికారులను అడిగి తెలుసుకున్నారు. వసతి గృహంలో వసతి ఏర్పాట్లు పటిష్టంగా అమలు చేయడంతో పాటు విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన విధంగా మెనూ ను అమలు చేయాలన్నారు, వసతి గృహానికి గుండ్లకమ్మ నీటి సరఫరా అందించేందుకు కృషి చేస్తానని, తల్లిదండ్రులు విద్యార్థినుల ముఖాముఖి కోసం వేచి ఉండేందుకు భవనం నిర్మిస్తామన్నారు, చలికాలం దృష్ట్యా విద్యార్థినులకు వేడి నీరు అందించేందుకు యుద్ధ ప్రాతిపదిక చర్యలు తీసుకోవాలని ప్రిన్సిపాల్ ను ఆదేశించారు.

విద్యార్థుల సమస్యలు తెలుసుకుంటున్న మంత్రులు

రౌండ్‌టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

108 ఉద్యోగుల సమ్మెకు మద్దతివ్వాలి

ప్రజాశక్తి-ఒంగోలు

ఏపీ 108 సర్వీసెస్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు అనుబంధం ఆధ్వర్యంలో ఒంగోలు, సిఐటియు కార్యాలయంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు.. ఈ రౌండ్ టేబుల్ ప్రధాన ఉద్దేశం 108 ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు వాటి పరిష్కారం కోసం గత నెల రోజుల నుంచి వివిధ రూపాల్లో చేస్తున్న ఆందోళనలు ఈనెల 26 నుంచి చేయబోయే సమ్మె దానికి అన్ని కేంద్ర కార్మిక సంఘాలు ఉద్యోగ సంఘాలు ప్రజానీకం మద్దతు ఇవ్వాలని కోరుతూ రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. రౌండ్ టేబుల్ సమావేశానికి యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెన్న గాలిరెడ్డి అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షుడు యూనియన్ గౌరవాధ్యక్షుడు కాలం సుబ్బారావు, ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి శ్రీనివాసులు, ఎల్ఐసి ఎంప్లాయిస్ యూనియన్ జోనల్ ఉపాధ్యక్షుడు పారా శ్రీనివాసరావు, మెడికల్ రిప్రజెంటేటివ్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు చిరంజీవి, సిఐటియు జిల్లా కార్యదర్శులు తాండవ రంగారావు, బంకా సుబ్బారావు 108 యూనియన్ జిల్లా కోశాధికారి ఆదాము ,రాష్ట్ర నాయకురాలు సువర్ణ ,రేఖ, మునిసిపల్ యూనియన్ నాయకులు పోకల ప్రసాదరావు ,బిల్డర్స్ ఇన్ నాయకులు వెంకటేశ్వర రెడ్డి తదితరులు 108 ఉద్యోగుల సమస్యలకు మద్దతు తెలియజేశారు.

ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల

డిఆర్‌వో గంగాధర్ గౌడ్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

శాసనమండలి ఎన్నికలకు సంబంధించి ముసాయిదా ఓటర్ల జాబితాను జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్ విడుదల చేశారు. శాసన మండలికి సంబంధించిన ముసాయిదా ఓటర్ల జాబితాను స్థానిక కలెక్టరేట్లో శనివారం ఆయన విడుదల చేశారు. ఉమ్మడి గుంటూరు పరిధిలోని బాపట్ల జిల్లాకు చెందిన 12 మండలాల నుంచి 20, 387 ఓట్లు నమోదయ్యాయన్నారు. అందులో 12,833 మంది పురుష ఓటర్లు ఉండగా, 7,500 మంది మహిళ ఓటర్లు, ఇతరులు మరో నలుగురు ఉన్నట్లు ప్రకటించారు. ఇప్పటివరకు నమోదైన ఓటర్ల జాబితా వివరాలను ఆయన తెలిపారు. గ్రాడ్యుయేషన్ పొందిన వారంతా తమ ఓటు హక్కు కొరకు దరఖాస్తులు చేసుకోవాలని ఆయన చెప్పారు. గుంటూరు జిల్లా పరిధిలోని శాసనమండలి ఎన్నికలకు ఓటు హక్కు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం ఇన్చార్జి పర్యవేక్షకులు షేక్ షఫీ తదితరులు పాల్గొన్నారు.

స్వర్ణోత్సవ మహాసభలను జయప్రదం చేయండి

నేడు, రేపు యుటిఎఫ్ జిల్లా మహాసభలు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(యుటిఎఫ్) ఆవిర్భవించి 50 ఏళ్ళు పూర్తయిన సందర్భంగా స్వర్ణోత్సవ జిల్లా మహాసభలు ఈనెల 24, 25 తేదీల్లో ఒంగోలు సంతపేట టిటిడి కళ్యాణ మండపంలో జరుగుతాయని, మండల కేడర్ అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఓవి వీరారెడ్డి, డి.వీరాంజనేయులు తెలిపారు. ఆదివారం ఉదయం 9 గంటలకు పివిఆర్ బాలుర ఉన్నత పాఠశాల నుంచి ర్యాలీ ప్రారంభమవుతుందన్నారు. స్వర్ణోత్సవ మహాసభలలో ముఖ్య అతిథులుగా ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు, ఛైర్మన్, డిఇఒ, సంఘ నాయకులు పాల్గొని ప్రసంగిస్తారన్నారు. యుటిఎఫ్ కార్యకర్తలందరూ ఆదివారం ఉదయం 9 గంటలకు పివిఆర్ బాలుర ఉన్నత పాఠశాల వద్దకు హాజరు కావాలని, మహాసభలను జయప్రదం చేయాలని వారు కోరారు.

నిధుల కేటాయింపు ఊసేదీ.?

ప్రకాశం, బాపట్ల జిల్లాల్లో ఉన్న సమస్యల పరిష్కారం, జిల్లాల సమగ్రాభివృద్ధికి నిధుల కేటాయింపుల ఊసే లేకుండా పది రోజుల పాటు జరిగిన అసెంబ్లీ సమావేశాలు ముగిశాయి. సభలో ప్రతిపక్షం లేక ఎలాంటి రగడ జరగకపోవడంతో రెండు జిల్లాలకు చెందిన పలువురు శాసనసభ్యులు తమ నియోజకవర్గాల అభివృద్ధికి నిధులు కోరుతూ సభలో ప్రసంగించే అవకాశం లభించింది. జిల్లాల్లో ఉన్న సమస్యలపై తమ గళం విప్పారు. కానీ వాటి పరిష్కారానికి ఎలాంటి హామీలు లభించలేదు.

సమావేశాల్లో పాల్గొన్న ఎమ్మెల్యేలు మంత్రులను కలిసి వినతిపత్రాలు ఇచ్చారు. సమావేశాలు ముగిసిన అనంతరం పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ముఖ్యమంత్రి చంద్రబాబును కలిశారు. పర్చూరు ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసే గుంటూరు ఛానల్ పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. గుంటూరు ఛానల్ పర్చూరు వరకు పొడిగించే పనులు ప్రారంభిస్తే అనేక గ్రామాలకు తాగునీరు, 50 వేల ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు. భూ సేకరణ చేపట్టి ఈ ఛానెల్ పనులను త్వరితగతిన చేపట్టాలని సిఎంను కోరారు. ఒంగోలు నియోజకవర్గ సమస్యల పరిష్కారం, అభివృద్ధి పనుల అమలుపై ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసి చర్చించారు. నిధులు మంజూరు చేయాలని కోరారు.

కూటమి ప్రభుత్వ హయాంలో జిల్లాల్లో అవినీతి, అక్రమ వ్యవహారాలు యథేచ్ఛగా కొనసాగుతున్నాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు తమ పార్టీకి చెందిన నేతలు ఎవరూ కూడా అక్రమ ఇసుక అమ్మకాలు, రేషన్ బియ్యం అమ్మకాలు, మద్యం సిండికేట్ వ్యవహారాల జోలికి వెళ్లవద్దని పదేపదే చెబుతున్నారు. కానీ ఇవేవి ఆచరణలో అధికారపార్టీ నేతల చెవికెక్కడం లేదు. అధికారంలోకి వచ్చిన మూడో నెల నుంచే తమ నియోజకవర్గాల్లో ఉన్న ఆదాయ వనరులపై దృష్టి పెట్టిన ప్రజాప్రతినిధులు నేరుగా కొందరు, తమ అనుచరుల ద్వారా అక్రమ వ్యవహారాలు నడుపుతున్నారని వెల్లడవుతోంది. ప్రధానంగా అక్రమ ఇసుక తవ్వకాలు, రవాణా పనులు అధికారం అండగా జోరుగా సాగుతున్నాయి. సముద్రతీరంతో పాటు కృష్ణానది పరివాహక ప్రాంతం అంతటా యథేచ్ఛగా ఇసుక అక్రమ తరలింపులు చేపట్టారు. జెసిబీలు, టిప్పర్లతో ఇసుక తరలిపోతున్నా అధికారులు ఎలాంటి చర్యలూ తీసుకోలేని నిస్సహాయస్థితిలో ఉన్నారు. కొత్తగా వచ్చిన మద్యం దుకాణాలన్నీ అధికారం అండగా సిండికేట్లు ఏర్పడ్డాయి. ఇవన్నీ అధికార పార్టీ నేతల అండదండలతోనే సాగుతున్నాయి. ప్రజాప్రతినిధులు కొన్ని చోట్ల నేరుగా భాగస్వాములయ్యారు. పర్సంటేజీల పద్ధతిలో కొన్ని చోట్ల షాపుల్లో భాగాలు తీసుకున్నారు. గ్రామాలు, వార్డుల్లో బెల్ట్‌షాపులు వచ్చేశాయి. ప్రతినెలా ఆదాయంగా వచ్చే రేషన్ బియ్యం దందాను అధికారపార్టీ నేతలు కొనసాగిస్తున్నారు. రేషన్ బియ్యం అక్రమ అమ్మకాలతో పాటు నియోజకవర్గాల్లో తమ వారికి రేషన్‌షాపు డీలర్‌షిప్‌లు అప్పజెప్పేందుకు ఇప్పటివరకు డీలర్లుగా ఉన్న వారిని అక్రమ మార్గాల్లో తప్పిస్తున్నారు.

'బడి వైపు ఒక అడుగు.. తల్లిదండ్రులతో ముచ్చట్లు' కార్యక్రమంలో పాల్గొనేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు డిసెంబరు 7న బాపట్ల రానున్నారు. బాపట్ల మున్సిపల్ ఉన్నత పాఠశాలలో జరిగే 'మెగా పేరెంట్ టీచర్ మీటింగ్'లో ముఖ్యమంత్రి పాల్గొంటారు. పర్చూరు శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావుకు 2024 విజనరీ లీడర్ అవార్డు లభించింది. బ్రిటిష్ పార్లమెంట్ లండన్ వేదికగా ఈ అవార్డు ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ హానర్ ఇంగ్లాండ్ ప్రకటించింది. నిరంతరం ప్రజల కోసం ప్రజల వెంట ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నందుకు ఈ పురస్కారాన్ని అందజేసినట్లు ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ హానర్ ఇంగ్లాండ్ పేర్కొంది. ఒంగోలు కమర్షియల్ ట్యాక్స్ ఆఫీసులో డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్ గా విధులు నిర్వర్తిస్తున్న కెవిస్ శ్రీనివాసప్రసాద్ లక్షా 50 వేల రూపాయలు లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డారు. ట్రేడ్ కంపెనీకి నోటీసు ఇచ్చి దానిపై పెనాల్టీ వేసి దాన్ని రద్దు చేసేందుకు సదరు లంచం తీసుకుంటూ ఏసిబికి చిక్కారు. సోసల్‌మీడియాలో అనుచిత పోస్టులు పెట్టిన సినీ దర్శకుడు రామ్ గోపాల్ వర్మపై ఒంగోలు రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో కేసు నమోదయింది. అరెస్ట్ నుంచి తనను రక్షించాలని వర్మ హైకోర్టు లో వేసిన పిటిషన్‌ను కోర్టు తిరస్కరించింది. ఈ నేపథ్యంలో కేసు దర్యాప్తు నిమిత్తం వ్యక్తిగతంగా తన ముందు ఒంగోలు రూరల్ సర్కిల్ ఆఫీసులో హాజరవ్వాలని రూరల్ సీఐ వర్మకు నోటీసులు ఇచ్చారు.

- ప్రజాశక్తి, బాపట్ల జిల్లా

• అన్నదానం

పర్చూరు, వై.జంక్షన్ కపిస్తలిలో గల అభయాంజనేయ స్వామిని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ దంపతులు, రాష్ట్ర రెవెన్యూ శాఖా మంత్రి, అనగాని సత్యప్రసాద్, స్థానిక శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు శనివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయం వద్ద ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.

- ప్రజాశక్తి, పర్చూరు